సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 268
శనివారం | 19 జూలై 2025 | విజయవాడ
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం అష్టమి మ.3.56 వరకు, అశ్వని రా.1.56 వరకు వర్జ్యం రా. 10.11 నుంచి 11.41
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 9.01 వరకు తిరిగి మ.12.30 నుంచి 1.22 వరకు

## విష కుట్ర వెనుక ఉక్రెయిన్..?


6 లో

● రష్యా సైనికులను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు

ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా పోరు సాగిస్తున్న రష్యన్ సైనికులకు కొత్త గుబులు పట్టుకుంది. ఇటీవల ఫ్రంట్ లైన్‌లో ఉన్న నలుగురు సైనికులు తోటి సిబ్బంది కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు.

## పాకిస్తాన్ మీడియాకు అమెరికా షాక్



● ట్రంప్ పాకిస్థాన్ పర్యటన వార్తల్లో వాస్తవం లేదన్న వైట్ హౌస్ ● ఊహాగానాలు రాశాయని ఆగ్రహం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్‌లో పర్యటించనున్నట్లు పాకిస్థాన్ మీడియా గురువారం వార్తలు రాసుకొచ్చింది. దక్షిణాసియా పర్యటనలో భాగంగా ట్రంప్ సెప్టెంబర్ 18న ఇస్లామాబాద్‌లో పర్యటిస్తారని.. మీడియా ఛానళ్లు వార్తలు ప్రచారం చేశాయి.

## న్యూజిలాండ్‌కు మించి బీహార్‌కు ఇళ్లు ఇచ్చాం

**మోతిహారి బహిరంగ సభలో ప్రధాని మోడీ**

● వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ● ప్రపంచ ఆధిపత్యంలో తూర్పు దేశాల పార్టిషిపేషన్ పెరిగింది ● ఇండియాలోనూ తూర్పు రాష్ట్రాల శకం నడుస్తోంది ● పశ్చిమ బెంగాల్‌లో మహిళకు రక్షణ కరువు ● తృణమూల్ కాంగ్రెస్ దోషులను రక్షిస్తోంది ● బెంగల్ పర్యటనలో మమతపై ప్రధాని మోడీ ఫైర్

బిహార్ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మోతిహారిలో బుధవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడూతూ, వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తుండటం తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. న్యూజిలాండ్, సింగపూర్ దేశాల్లో ఉన్న జనాభాకు మించి బిహార్ ప్రజలకు ఇళ్లు ఇచ్చామని తెలిపారు.


6 లో



2 లో

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోందని అన్నారు.

● ఏపీలో పరిశోధనలు చేయండి-పెట్టుబడులు పెట్టండి ● తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి ● రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ● సదస్సులో ఇంధన రంగానికి చెందిన సీఈఓలు, ఎండీలతో సీఎం ముఖాముఖి ● ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్ల ఒప్పందాలు ● గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## ఇండియా కూటమిలో విభేదాలు

● కీలక సమావేశానికి ఆప్, టీఎంసీ డుమ్మా ● తాము కూటమిలో లేమని ప్రకటించిన కేజ్రీవాల్ పార్టీ

## మా బావను 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం వెంటాడుతోంది

● రాబర్ట్ వాద్రాపై నమోదు చేసిన చార్జీషీట్‌పై స్పందించిన రాహుల్ గాంధీ ● ప్రియాంకా కుటుంబానికి అండగా ఉంటానని వెల్లడి

## ఉప్పాడ తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**


2 లో

ఉప్పాడను చాలాకాలంగా వేధిస్తున్న తీర ప్రాంత కోత సమస్య రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది.

## అశోక్‌గజపతిరాజు టీడీపీకి రాజీనామా


2 లో

● ఇటీవలే అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియామకం ● టీడీపీ ప్రాథమిక సభ్యత్వం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా ● దివంగత సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో కొనసాగిన సీనియర్ నేత

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

● రెవెన్యూ రాబడి పెరిగేలా కృషి చేయాలి ● అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ఆదర్శంగా ఉండాలి ● ఏళ్ళ తరబడి పనిచేసిన అనుభవంతో శాఖ ప్రగతికి తోడ్పడాలి ● ఆర్థిక, వాణిజ్య పన్నులు, శాఖ మంత్రి పయ్యావుల కేశవ్


3 లో

## గత పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం

● కుట్రలు, కుతంత్రాలతో జగన్ మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం ● తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెలుగు మహిళ విస్తృతస్థాయి సమావేశంలో హోమ్ మంత్రి అనిత

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం తెలుగు మహిళ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, కొవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరయ్యారు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 'మహా'లో మారుతున్న రాజకీయాలు


6 లో

● ఠాక్రే.. మళ్లీ బీజేపీతో కలవనున్నట్లు ప్రచారం ● మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ

ప్రస్తుతం మహారాష్ట్రలో రాజకీయాలు మారిపోతున్నాయి. శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే.. మళ్లీ బీజేపీతో కలవనున్నట్లు ప్రచారం నడుస్తోంది. గురువారం ఆయన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అవ్వడమే ఇందుకు ఉదాహరణగా తెలుస్తోంది.

## హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధం

● ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తాం ● రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ


2 లో

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


3 లో

● ప్రజల్లోకి వెళ్లి వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి ● జగన్ ప్రభుత్వ నిర్వాహకంతోనే విద్యుత్ భారాలు ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి శుక్రవారం నాడు మంత్రి గొట్టిపాటి పర్యటించారు.

## విభజన కంటే వైసీపీ వల్లనే ఏపీకి నష్టం

● వైసీపీ తప్పులను సరిదిద్దుకుంటూ పాలన గాడిలో పెడుతున్నాం ● వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొస్తున్నాం ● 2047 నాటికి తెలుగు జాతిని నెంబర్ వన్‌గా ఉంచాలని శ్రమిస్తున్నాం ● మంత్రి నిమ్మల

రాష్ట్ర విభజన కంటే వైసీపీ పాలన కాలంలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామనాయుడు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ పాలనగాడిలో పెడుతున్నామన్నారు. వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొస్తున్నామని తెలిపారు.



2 లో



## కార్డుదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ జరగాలి : ప్రతాప్ రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన సంబంధిత శాఖ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమీషన్ కార్యాలయము నందు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో ప్రజా పంపిణి వ్యవస్థ, మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ (అంగన్వాడి), మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థుల వసతులు మరియు ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకాల అమలు తీరును మరియు ఇతర లోటు పాట్ల గురించి ఆయా శాఖల అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ సరుకులు కార్డుదారులకు సక్రమంగా అందేల చూడాలని, అంగనవాడి సెంటర్లలో గర్భిణి స్త్రీలు/ బాలింతలు/పిల్లలకు ప్రభుత్వ నిబంధనల మేరకు భోజనం, గుడ్లు, బాలామృతం మరియు బాల సంజీవని వంటి పోషకాహారాలను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించినారు. అలాగే పాఠశాలల్లో, సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం, గుడ్లు, చిక్కిలు అందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకం క్రింద గర్భిణి స్త్రీలకు మొదటి కాన్పుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 5,/- లతో పాటు అదనం గా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతం వారికి రూ. 1,000/- మరియు పట్టణ ప్రాంత ప్రజలకు రూ. 6 /- మరియు రెండవ కాన్పుకు ఆడ శిశువు అయితే 6, ఒకేసారి ఇస్తారని వాటిని సక్రమం గా అందిచాలని సూచించారు. పై పథకాలకు సంబంధించి, అమలులో ఎటువంటి లోటు పాట్లు ఉన్న సవరించడం, సంబంధిత అధికారులను అప్రమత్తం చేయటం, తప్పులు ఎక్కువగా ఉన్నచో సుమోటోగా తీసుకోని కేసులు పెట్టడం, జరిమానాలు విధించడం, అవకతవకలకు పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవలసినదిగా సంబంధిత శాఖల ఉన్నత అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని ఆహార కమీషన్ చైర్మన్ హెచ్చరించారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

**● ఏపీలో పరిశోధనలు చేయండి -పెట్టుబడులు పెట్టండి ● తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి ● రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ● సదస్సులో ఇంధన రంగానికి చెందిన సీఈఓలు, ఎండీలతో సీఎం ముఖాముఖి ● ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్ల ఒప్పందాలు ● గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలువునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్ర వారం అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలువునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ.. గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం.తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్‌పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్ పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేం దుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్‌తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**గ్రీన్ హైడ్రోజన్..గేమ్ ఛేంజర్ :** ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలువునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. 160 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని ఏపీ నిర్దేశించుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 3 గిగావాట్ల సామర్ధ్యంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితో పాటు ఏపీలో సౌర, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తికి అపారమైన వనరులు ఉన్నాయని స్పష్టం చేశారు. అమరావతిలో కృత్రిమ మేధ కేంద్రంగా క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని.. ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలు పై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

**గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు**

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్స్ఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్‌హెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్ధ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె.సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## అశోక్‌గజపతిరాజు టీడీపీకి రాజీనామా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతి రాజు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. గోవా గవర్నర్‌గా ఆయన నియమితులైనందున ఈ నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు, పల్లా శ్రీనివాసరావులకు ఆయన రాజీనామా లేఖను పంపారు. పదవీ బాధ్యతలు స్వీకరించడానికి ముందు సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్న అశోక్ గజపతిరాజు, టీడీపీ కార్యకర్తగా తనకు సేవ చేసే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రాజీనామా అనంతరం ఆయన భావోద్వేగానికి గురయ్యారు. గోవా గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సింహాద్రి అప్పన్న స్వామినిఅశోక్ గజపతిరాజు దర్శించుకున్నారు. టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత అశోక్‌గజపతి రాజు ఎమోషనల్ అయ్యారు.. కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజకీయాల్లో ఉండక పోవచ్చు.. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి సేవ చేస్తానన్నారు. తాను సింహాచలం ఆలయం ఛైర్మన్‌గా పనిచేయడం ఆనందంగా ఉందని.. ఆలయ ధర్మకర్తగా పదవి వస్తుందని రోజు ఊహించలేదన్నారు. చాలామంది ఇక్కడ అహంకారంగా పనిచేస్తున్నారు.. అది ఎప్పుడూ ఉండకూడదని.. మనిషికి ఎప్పుడూ గర్వం కూడా ఉండకూడదన్నారు. గోవా గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సింహాద్రి అప్పన్న స్వామినిఅశోక్ గజపతిరాజు దర్శించుకున్నారు. టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత అశోక్‌గజపతి రాజు ఎమోషనల్ అయ్యారు.. కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజకీయాల్లో ఉండకపోవచ్చు.. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి సేవ చేస్తానన్నారు. తాను సింహాచలం ఆలయం ఛైర్మన్‌గా పనిచేయడం ఆనందంగా ఉందని.. ఆలయ ధర్మకర్తగా పదవి వస్తుందని రోజు ఊహించలేదన్నారు. చాలామంది ఇక్కడ అహంకారంగా పనిచేస్తున్నారు.. అది ఎప్పుడూ ఉండకూడదని.. మనిషికి ఎప్పుడూ గర్వం కూడా ఉండకూడదన్నారు. 1978 తొలిసారి ఎమ్మెల్యే గెలిచినప్పుడు స్వామివారిని దర్శించుకుని అసెంబ్లీకి వెళ్లానని గుర్తు చేసుకున్నారు అశోక్ గజపతిరాజు. రాజ్యాంగం బద్ధమైన పదవి రావడంతో తొలిసారిగా స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. తన తల్లిదండ్రులు.. తన తలనీలాలు స్వామి దగ్గర తీయించారని. తమ పూర్వీకులు వందేళ్లుగా స్వామివారికి సేవ చేస్తున్నారని, చేస్తూనే ఉన్నారన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిని స్వీకరిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. తనకు టీడీపీ కార్యకర్తగా, నేతగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## గత పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం తెలుగు మహిళ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, కొవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరయ్యారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం అయ్యాయి. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ హామీలను ఒక్కోటిక్కోటిగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో వాటికి అడ్డుతగిలే విధంగా వైసీపీ కుట్రలు పన్నుతుంది. కుట్రలు చేయడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య.. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభించాం. అదేవిధంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు లబ్ధి చేకూర్చి వారి తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. దీపం 2 పథకాన్ని అమలు చేశాం. అగష్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. పింఛన్ ను రూ.3000 నుంచి రూ.4000కు పెంచి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే అమలు చేస్తు వస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశాం. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చితే... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గంజాయి మీద ఉక్కు పాదం మోపేందుకు ఈగల్ టీంను ఏర్పాటు చేసుకున్నాం. ఇవన్నీ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజున మనం జనసేన, బీజేపీతో కలిసి పని చేయాలి.. ఎందుకంటే గతంలో ఒక రాక్షసుడితో యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు దేవత అందరూ కలిపి ఒక అవతారంగా మారి రాక్షసుడిని అంతమొందించేవారు. అలాంటిదే గత ఐదేళ్ల కాలంలో మూడు పార్టీలు కలిసి ఒక రాక్షసుడితో యుద్ధం చేశాయి. అధికారంలోకి వచ్చాం... దానిని అలా నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా రాష్ట్రంలో మహిళ నాయకత్వాన్ని పెంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది.

# ఉప్పాడ తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉప్పాడను చాలాకాలంగా వేధిస్తున్న తీర ప్రాంత కోత సమస్య రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం అని పవన్ కళ్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కళ్యాణ్ తన ట్వీట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు.

**పవన్ మాటిచ్చారు.. కేంద్రం సాకారం**

రాష్ట్రంలో కూటమి సర్కార్ లో ప్రధాన భాగస్వామిగా ఉంటూనే ప్రజలకు తాను ఇచ్చిన హామీల్ని నిలబెట్టుకోవడంలో మాత్రం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ముఖ్యంగా తనను తొలిసారి గెలిపించి అసెంబ్లీకి పంపిన పిఠాపురం నియోజకవర్గం విషయంలో అయితే అస్సలు రాజీపడటం లేదు. ఇదే క్రమంలో పవన్ కళ్యాణ్ పిఠాపురం పరిధిలోకి వచ్చే గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఏపీలో గత ఎన్నికల సమయంలో తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఉప్పాడ గ్రామం వద్ద తీర ప్రాంతం భారీగా కోతకు గురవుతున్న విషయం పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. దీంతో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తీర ప్రాంతం కోతకు గురి కాకుండా కాపాడతామంటూ పవన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు కేంద్రం వద్దకు ఇక్కడ తీర ప్రాంత రక్షిత గోడ కట్టాలని ప్రతిపాదనలు తయారు చేయించి పంపారు. ఉప్పాడ వద్ద తీర ప్రాంతం కోతకు గురవుతుండటంతో ఈ గ్రామ ప్రజల ఇళ్లు సముద్రంలో కలిసి పోతున్నాయి. అంతే కాదు సముద్రం ఎప్పుడు వచ్చి తమ ఇళ్లను ముంచేస్తుందో, తనలో కలిపేసుకుంటుందో తెలియక ఇక్కడి మత్సకారులకు నిద్రపట్టడం లేదు. ఈ సమస్యను గమనించిన పవన్ కళ్యాణ్ కేంద్రానికి ఉప్పాడ వద్ద రక్షణ గోడ నిర్మాణం కోసం రూ.323 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పంపిన విజ్ఞప్తికి కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది.



**ఉప్పాడ తీర ప్రాంత కోత నివారణకు శాశ్వత పరిష్కారం**

తాజాగా పవన్ కళ్యాణ్ పంపిన ఉప్పాడ రక్షిత గోడ నిర్మాణానికి అవసరమైన రూ.323 కోట్ల నిదుల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జనసేన పార్టీ తన 'ఎక్స్' హ్యాండిల్ ఈ విషయాన్ని సంతోషంగా షేర్ చేసింది. కేంద్రం ఇచ్చే నిధులతో ఉప్పాడ వద్ద రక్షిత గోడ నిర్మాణం జరిగితే ఇక అక్కడ గ్రామానికి సముద్ర ముప్పు తొలగిపోతుంది. ముఖ్యంగా తుఫానులు వచ్చినప్పుడు, సముద్ర ఆటుపోట్లకు సైతం తీరం కోతకు గురికాకుండా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# విభజన కంటే వైసీపీ వల్లనే ఏపీకి నష్టం




### మంత్రి నిమ్మల రామానాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజన కంటే వైసీపీ పాలన కాలంలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామనాయుడు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ పాలనగాడిలో పెడుతున్నామన్నారు. వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొస్తున్నామని తెలిపారు. 2047 నాటికి తెలుగు జాతిని నెంబర్ వన్‌గా ఉంచాలని శ్రమిస్తున్నామని వెల్లడించారు. ప్రతిపక్ష హోదా లేని వ్యక్తి జగన్ అడుగడుగునా రాక్షసతత్వంతో అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ 41.5 నుంచి 45.7 మీటర్ల ఎత్తుపైన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పోలవరానికి విధ్వంసం తీసుకువచ్చింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు.

**ఆ నాటికి పోలవరం పూర్తి..**

2027, డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని.. 2025, డిసెంబర్ నాటికి డయాఫ్రంవాల్ పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 45.72 మీటర్ల ఎత్తులో ఎలాంటి మార్పు లేదన్నారు. సెకండ్ ఫేజ్‌లో నిర్వాసితులకు పూర్తిగా క్లియర్ చేసి అప్పుడు దాన్ని 45.7 నీటిని నిల్వ చేస్తామని వెల్లడించారు. పోలవరం నిధులను కూడా మళ్లించిన వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ఈ ఏడాది లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పోలవరంలో, బనకచర్లో వృధాగా పోయిన నీటిని, రాయలసీమకి పంపించాలన్నది తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు.

**తెలుగు ప్రజలందరూ ఒక్కటే..**

గోదావరిలో సుమారు మూడు వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోతుందన్నారు. వరద సమయంలో మాత్రమే 200 టీఎంసీలు తరలించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రాలు వేరు కావచ్చు పార్టీలు వేరు కావచ్చు కానీ తెలుగు ప్రజలందరూ ఒక్కటే అని.. ఆ నీటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని చెప్తున్నామన్నారు. జగన్ పొరుగు రాష్ట్రానికి మేలు చేకూర్చే విధంగా మాట్లాడిన మాటలు విచిత్రంగా ఉన్నాయన్నారు. ఎగువ రాష్ట్రాల హక్కులు తీరిన తర్వాత వృధా జలాల సముద్రంలో కలిసిపోతున్నాయన్నారు. బనకచర్ల ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రైవేట్ వ్యక్తులను కూడా భాగస్వామి చేస్తామని చెప్పారు. ఆ ప్రాజెక్టు ద్వారా కచ్చితంగా ఆదాయం సమకూరే మార్గాలని చూస్తామని తెలిపారు. హంద్రీనీవకు జగన్ ఒక తట్టమట్టి గానీ, ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం చేస్తామన్నారు మంత్రి.

**జలమే జీవితంగా...**

కరువురహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. జలమే జీవితంగా చంద్రబాబు పనిచేస్తున్నారని వెల్లడించారు. జగన్ తలకాయలకి, మామిడి కాయలకి తేడా లేకుండా తొక్కించుకుపోతున్నారంటూ మండిపడ్డారు. గతంలో పారిశ్రామికవేత్తలు వెళ్లిపోయారని.. ఇప్పుడు రావాలంటే జగన్ రాడని నమ్మకం ఇవ్వండి అని అడుగుతున్నారన్నారు. అప్పుడు ఇప్పుడు స్టీల్ ప్లాంట్‌ను కాపాడింది చంద్రబాబు అని స్పష్టం చేశారు. ఋషికొండ ప్యాలస్‌ను ఏం చేయాలో ఇప్పటికీ తమకు అర్థం కావడం లేదన్నారు. ఉత్తరాంధ్రకు విశాఖకు భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఉత్తరాంధ్రపై జగన్ కపట ప్రేమను చూపించారంటూ మండిపడ్డారు. వంశధార, తోటపల్లి ఏడాదిలో పూర్తిచేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు అందరం కలిసి చేస్తామని.. పార్టీ కార్యక్రమం ఎవరికి వారే చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ స్థాయికి చేరిన లిక్కర్ స్కామ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెహల్‌గామ్ టెర్రరిస్ట్‌లపై తీసుకున్న చర్యలు చూశామని... అలాగే ఆర్థిక ఉగ్రవాదులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈడీ అధికారులు చిన్న చిన్న వాటిపై చర్యలు తీసుకుంటారని.. కానీ లిక్కర్ స్కాంలో చాలామంది పేదల ప్రాణాలు పోయాయని అన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసు, కాళేశ్వరంపై ఈడీ విచారణ చేపడుతోందని.. అలాగే ఏపీలో జరిగిన భారీ లిక్కర్ స్కాంపై ఈడీ చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**● ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తాం ● మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తపై పన్ను రద్దు చేసాం ● రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురంలోని గుత్తి రోడ్ లో ఉన్న లెగసీ డంపింగ్ యార్డ్ వద్ద ప్రాసెసింగ్ యూనిట్ (రూ.12.217 కోట్లతో అనంతపురము క్లస్టర్ లో సున్నా అవశేషాలతో బయో-రెమిడియేషన్ మరియు బయో మైనింగ్ ద్వారా వారసత్వ వ్యర్థ భూముల పునరుద్ధరణ కార్యక్రమం)ను మరియు అనంతపురం నగరపాలక సంస్థలో రూ. 1 కోటి 70 లక్షల సాధారణ నిధులతో రోడ్లు మరియు కాలువల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాలను స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.లతో కలసి రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ప్రారంభించి, లెగసీ డంప్ యార్డ్ ప్రాసెసింగ్ ను పరిశీలించారు. అంతకుముందు డంపింగ్ యార్డ్ లో మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసీని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారు అని అన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్టోబర్ రెండవ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారని, 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. అనంతపురము జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని, వాళ్లు రోజుకు 6000 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో 1.65 లక్షల టన్నుల చెత్త మిగిలిపోయింది.. రోజుకు 4 నుంచి 6 వేల టన్నుల చొప్పున చెత్తను తొలగిస్తామన్నారు. వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా అనంతపురం జిల్లాకు రావడం జరిగింది తెలిపారు. రాబోయే రోజుల్లో 12.3 ఎకరాల డంపింగ్ యార్డ్ ను మంచి పార్కుగా ఏర్పాటు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ ఉన్నామని, లోటు బడ్జెట్ తో ఉన్నా కూడా అనేక హామీలను అమలు చేశామని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పెద్ద ఎత్తున పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నామని, ఒక్కరోజు లోనే పదివేల కోట్ల రూపాయలను తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరినీ చదివించడానికి ఒక్కొకరికి 15 వేల రూపాయల వంతున నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎంత కష్టంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందించే కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మాట ఇచ్చిన ప్రకారం రైతులకు 20 వేల రూపాయలను అందించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వాటా జమ చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాటా మొదటి దఫా డబ్బును ఇస్తున్నాం అని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని అని తెలిపారు. అన్నా క్యాంటీన్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పట్టణాలలోని పేదల ఆకలి తీరుస్తున్నమని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం వాటా ఉన్న నిధులలో గత ప్రభుత్వం స్టేట్ షేర్ విడుదల చేయకుండా పట్టించుకోకపోవడం వలన కేంద్ర నిధులు నిలిచిపోయాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి ద్వారా మళ్ళీ నిధుల విడుదలకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. అలాగే స్వచ్ఛాంధ్రపై కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



## నగరి శాసన సభ్యునిపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి రోజా పైన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇప్పటికే మాజీ మంత్రి రోజా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇక వైసిపి నేతలు కూడా రోజాపై భాను ప్రకాష్ అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో వైసిపి మహిళా నేతల పైన ఈ తరహా వేధింపులు కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా కమీషన్ కు రోజా ఫిర్యాదు చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఇక ఇప్పటికే తన పైన నగరి ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన రోజా, పోలీసులు పట్టించుకోకపోవడంతో మహిళా కమిషన్ ను ఆశ్రయించారు. జాతీయ మహిళా కమిషన్ కు, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ కు రోజా ఫిర్యాదు చేశారు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న టిడిపి ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోవాలని ఆమె కమిషన్ ను కోరారు. టిడిపి ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో రోజా పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ మహిళానేతలకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తూ టిడిపి ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. తాజాగా వైయస్సార్సీపి స్టేట్ మహిళావిభాగం సెక్రెటరీ కొర్ల శిరీష మాట్లాడుతూ మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేని గాలి భాను ప్రకాష్ ఎమ్మెల్యే పదవికి ఏమాత్రం అర్హుడు కాదని మండిపడ్డారు. నోటికొచ్చినట్లు అవమానించడం ఆయన అహంకారానికి ప్రతీక మాజీ మంత్రి రోజాను ఆయన నోటికొచ్చినట్లు అవమానించడం ఆయన అహంకారానికి ప్రతీక అని విరుచుకుపడ్డారు. గాలి భాను ప్రకాష్ పైన కచ్చితంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి

(సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి ): పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబరు నాటికి పూర్తవుతుందని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది జనవరిలో ప్రారంభించిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం డిసెంబరులో పూర్తి చేస్తామని చెప్పారు. 2019 నాటికి 72 శాతం పోలవరం పనులు పూర్తి చేశామని. అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం 3 శాతం పనులు చేపట్టగా. కూటమి ప్రభుత్వం ఏడాదిలో 6 శాతానికి పైగా పూర్తి చేసిందని వివరించారు. పోలవరం నిర్వాసితుల కోసం ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించారని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ సిద్ధం చేసి ఉంటే ఉత్తరాంధ్రకు ఈసరికే పోలవరం నీరు వచ్చి ఉండేదన్నారు.
సముద్రంలో కలిసే నీటిని ఒడిసిపట్టేందుకే బనకచర్ల
సముద్రంలో కలిసిపోయే నీటిని వాడుకోవడానికి బనకచర్ల ప్రతిపాదిస్తున్నామని పేర్కొన్నారు. సముద్రంలోకి ఏటా కలిసిపోతున్న 3 వేల టీఎంసీ నీటిలో 200 టీఎంసీ నీటిని వంద రోజుల గడువులో వాడుకునేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నామన్నారు. బనకచర్లపై జగన్మోహన్ రెడ్డి అవగాహన రాహిత్యంతో పొరుగు రాష్ట్రానికి మేలు చేసేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. వంశధార - తోటపల్లి రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఈ ఏడాదిలో పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే నాగావళి - చంపావతి నదులను అనుసంధానం చేస్తామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పూర్తిగా పార్టీ కార్యక్రమమని. అందుకే మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ శ్రేణులు కనిపించవని స్పష్టం చేశారు. విలాసవంతమైన రుషికొండ ప్యాలెస్ ను దేనికి వాడాలో కూడా తెలీడం లేదన్నారు.
ఇలాంటి వ్యక్తులను రాజకీయాలకు అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విభజన వల్ల కలిగిన నష్టం కంటే 2019-24 మధ్య జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టం ఎక్కువని తెలిపారు. కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయండి

- రాష్ట్ర ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపండి
- టీడీపీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పార్లమెంట్‌కు హాజరు, చర్చల్లో పాల్గొనడంలో ఎంపీల పనితీరుపై ప్రశంసలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేష్, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్దతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. అని సీఎం చంద్రబాబు అన్నారు.
మన ఎంపీల పనితీరు బాగుంది. పార్లమెంట్లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు. పార్లమెంట్లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి అని సీఎం సూచించారు.

**రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి**

ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి, రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే నరేగాకు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను.

**ప్రజలతో మరింత మమేకమవ్వండి**

రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు, పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పని చేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రానికి ప్రధాని మోదీ మూడు సార్లు రాష్ట్రానికి వచ్చారు. యోగాంధ్ర వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటిని మనం విజయవంతం చేశాం. జాతీయ స్థాయిలో రాష్ట్ర ఇమేజ్ పెరిగింది. దీన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలి. మామిడి రైతులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదే సమయంలో నేరపూరిత రాజకీయ అంశాల ప్రస్తావన వచ్చినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి. అని అన్నారు.

**క్రిమినల్స్ రాజకీయం చేయాల్సివస్తోంది**

ఎంపీలతో సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను ప్రస్తావించారు. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది జగన్ ప్రవర్తనతో అర్థమవుతోందని చెప్పారు. జగన్ కారుకింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే... ఆ కేసులో నిందితుడిగా ఉన్న జగన్ సింగయ్య కుటుంబాన్ని పరామర్శ పేరుతో తన ఇంటికి పిలిపించుకుని లోకేష్ తనకు కోటి రూపాయలు ఇస్తానని ఆశచూపారు... అందుకే కేసు పెట్టాను అని బెదిరించి మరీ ఆమెతో చెప్పించారు. వివేకా హత్య సమయంలోనూ ఇదే తరహా డ్రామా ఆడారు. వివేకా చనిపోయారని నేను బాధపడితే నాపైనే ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ కథనాలు రాశారు. సీఎంగా ఉన్న నాపైనే హత్యారోపణలు చేసే ధైర్యం చేశారంటే ఎంత బరితెగించినవాళ్లో అర్థం చేసుకోవాలి. మన దురదృష్టం కొద్దీ అలాంటి వాళ్లతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఎంపీలుగా మీరూ అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలి అని సీఎం ఎంపీల సమావేశంలో అన్నారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశ అంశాలను ఎంపీలకు ముఖ్యమంత్రి వివరించారు. వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మన ఎంపీల పనితీరు బాగుంది**

పార్లమెంట్లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు. పార్లమెంట్లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి అని సీఎం సూచించారు.

**రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి**

ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి, రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే నరేగాకు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను.

## సైబర్ నేరాలకు పాల్పడాలంటే భయపడేలా చట్టాలు

- అసెంబ్లీ పిటిషన్ల కమిటీ ఛైర్మన్ రఘురామకృష్ణంరాజు
- వచ్చే బడ్జెట్ సమావేశాల్లో చట్టం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో సైబర్ నేరాల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చట్టాలు వీటిని నియంత్రించలేకపోతున్నాయి. ప్రభుత్వాలకు ఎంత చిత్త శుద్ధి ఉన్నా సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త రూపాల్లో విరుచుకుపడుతున్నారు. జనం డబ్బులు కొల్లగొడుతున్నారు. దీంతో సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపేందుకు వీలుగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపేందుకు వీలుగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు అసెంబ్లీ పిటిషన్ల కమిటీ ఛైర్మన్ రఘురామకృష్ణంరాజు వెల్లడించారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటీ శాఖల కార్యదర్శులతో జరిగిన శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు రఘురామ తెలిపారు. కమిటీ సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్ తో కలిసి ఆయన ఈ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న సైబర్ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేశారని, ఈ అంశంపై అసెంబ్లీ పిటిషన్ల కమిటీ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు రఘురామ తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతో మంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబంధించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే నమోదు అవుతున్నాయన్నాయని తెలిపారు. మొత్తం రూ.960 కోట్లు మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేసినట్లు గతేడాది నివేదికలు చెప్తున్నాయన్నారు. ఈ లెక్కన ఏడాదికి దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ నేరాలు జరుగుతున్నట్లు రఘురామ పేర్కొన్నారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపైనా, సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం చట్ట ప్రకారం లేదని, అందుకే దాన్ని సవరించి కొత్త చట్టం తెస్తామని తెలిపారు. దీనిపై సమగ్రమైన నివేదికను తమ కమిటీ త్వరలో స్పీకర్ కు అందిస్తుందన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రెవెన్యూ రాబడి పెరిగేలా కృషి చేయాలి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మన రాష్ట్రంలో పనిచేస్తున్న వాణిజ్య పన్నుల శాఖఅధికారుల పనితీరు దేశానికే ఆదర్శమని వారు పనితీరులో ఎవ్వరికీ తీసిపోరని ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శుక్రవారం తాడేపల్లి లోని రాష్ట్ర వాణిజ్య పన్నుల సంస్థ కార్యాలయంలో జేసీ, డీసీ (జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు) లతో ఏర్పాటు చేసిన రెవెన్యూ వర్క్ షాపు కార్యక్రమానికి ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ అనుభవాన్ని ఉపయోగించి సంస్థ మరింత పురోభివృద్ధి చెంది ఆదాయాన్ని ఆర్జించేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత మనందరి పై ఉందని మంత్రి అన్నారు. అధికారులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వ్యాపారాలు చేసుకొనే ఏ ఒక్కరికీ ఇబ్బందులు కలగకుండా జీఎస్టీ పన్నుల రెవెన్యూను పెంచాలన్నారు. ఇందులో ఏ ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ పరంగా అధికారులకు అండగా ఉంటామని తెలిపారు.

## 26 నుంచి ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ రాష్ట్ర పర్యటన

(సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి ): రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఈ నెల 26వ తేదీ నుంచి ఏపీ బీజేపీ చీఫ్ పీవీ ఎన్ మాధవ్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేయనున్నారు.
కడప జిల్లా నుంచి మాధవ్ తన పర్యటనను ప్రారంభించనున్నారు. ప్రతి రోజూ ఒక జిల్లాలో తన పర్యటన ఉంటుందని మాధవ్ తెలిపారు. బీజేపీ జెండా లేని గ్రామం ఉండకూడదనేదే తమ లక్ష్యమని చెప్పారు.

# ఆశావహ జిల్లాల అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తాం

- ఆయా జిల్లాల ప్రత్యేక అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తా
- కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ ఏ.ఎస్.ఆర్., మన్యం జిల్లాల కలెక్టర్లతో విశాఖలో సమీక్ష

( సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : ఆశావహ జిల్లాల(ఏస్పిరేషనల్ జిల్లాలు) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా వుంటుందని కేంద్ర ప్లానింగ్ శాఖ సహాయ మంత్రి(స్వతంత్ర హోదా), సాంస్కృతిక శాఖ సహాయమంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ చెప్పారు. ఆయా జిల్లాల ప్రత్యేక అభివృద్ధి అవసరాలపై తనకు నివేదిక అందజేస్తే కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా జిల్లాలకు నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ఆశావహ జిల్లాల్లో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిపై అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ లు ఏ.ఎస్.దినేష్ కుమార్, ఏ.శ్యాంప్రసాద్ లు చేసిన ప్రజంటేషన్ పట్ల సంతృప్తి వ్యక్తంచేస్తూ వివిధ కార్యక్రమాల అమలులో వుండే లోటుపాట్లను సరిదిద్దుకొని ఆయా జిల్లాలు రానున్న రోజుల్లో ఇదే స్థాయిలో ప్రగతిపథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఏస్పిరేషనల్ జిల్లాల కార్యక్రమంలో భాగంగా నీతి ఆయోగ్ గుర్తించిన ఏ.ఎస్.ఆర్., పార్వతీపురం మన్యం జిల్లాలు విద్య, ఆరోగ్య, వ్యవసాయ, మౌలిక వసతులు, ఆర్థిక అభివృద్ధి తదితర అంశాల్లో సాధించిన ప్రగతిని కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్ శుక్రవారం విశాఖపట్నంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ అంశాల్లో 49 ముఖ్య పనితీరు సూచికల్లో ఆయా జిల్లాలు గత రెండేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని రెండు జిల్లాల కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నీతిఆయోగ్ జిల్లాలకు కేటాయించిన నిధుల వినియోగంపై కూడా వారు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తమ జిల్లాల్లో ఆయా రంగాల్లో మెరుగుదలకు చేపట్టనున్న కార్యక్రమాలను పేర్కొన్నారు. ఆయా జిల్లాల ప్రత్యేక అవసరాలను, అభివృద్ధిలో నిధుల పరంగా ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏ.ఎస్.ఆర్.జిల్లాను పూర్తిగా సేంద్రీయ ఉత్పత్తుల జిల్లాగా రూపొందించాలని భావిస్తున్నామని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. జిల్లాలో తయారయ్యే వ్యవసాయ, ఉద్యాన సంబంధ ఉత్పత్తులన్నింటికీ ఒకే బ్రాండ్ ఏర్పాటుచేసి ఆయా ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని కొన్ని పాఠశాలల్లో క్రీడాభివృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేసి ఆయా స్కూళ్లలో విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఒక్కో పాఠశాలను ఒక్కో క్రీడాంశంలో శిక్షణకు ఎంపికచేసి శిక్షణా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీనికి అవసరమైన నిధులను నీతిఆయోగ్ ద్వారా ఏస్పిరేషనల్ జిల్లాల కార్యక్రమం కింద మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుత తరం గిరిజన విద్యార్థులు కనీసం ఇంటర్మీడియెట్ స్థాయి వరకు విద్యను పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.ఎస్.ఆర్. జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. కేవలం చెక్ డ్యాంలపైనే ఆధారపడి పంటలు పండించే పరిస్థితి వుందన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులతోనే ప్రస్తుతం చెక్డ్యాంల మరమ్మత్తులు, కొత్త చెక్డ్యాంల నిర్మాణం చేపడుతున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏదైనా పథకం కింద చెక్డ్యాంల మరమ్మత్తులు, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లేనట్లయితే చెక్డ్యాంల నిర్మాణం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. దీనిని పరిశీలిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా కమ్యూనికేషన్ల వ్యవస్థ మెరుగుపరచడంలో భాగంగా 1591 మొబైల్ టవర్లు మంజూరుకాగా వీటిలో 1456 టవర్లను ఇప్పటికే ఏర్పాటుచేసి 1267 టవర్లను రేడియేట్ చేయడం జరిగిందన్నారు. పార్వతీపురం - మన్యం జిల్లా వైద్య, ఆరోగ్య, విద్యా, వ్యవసాయ రంగాల్లో సాధించిన ప్రగతిపై జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ప్రజంటేషన్ ఇచ్చారు. పారిశ్రామికాభివృద్ధిలో జిల్లా వెనుకబడి వుందని, జిల్లాలో సూక్ష్మస్థాయి పరిశ్రమలు మినహా మధ్యతరహా, భారీ పరిశ్రమలు ఏవీ లేవన్నారు. దీనిని అధిగమించేందుకు సాంకేతిక విద్య అవకాశాలు పెంపొందించేలా ఐ.టి.ఐ.లు, సాంకేతిక విద్యా సంస్థలు అధికంగా ఏర్పాటు చేయాల్సి వుందన్నారు. జిల్లాలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జిల్లాలో కేవలం 15 కిలోమీటర్లు మాత్రమే జాతీయ రహదారులు వున్నాయని, అందువల్ల కొన్ని రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్పుచేసి అభివృద్ధి చేయాలని కోరారు. పార్వతీపురంలో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. జిల్లాలో పర్యాటక వసతుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఉన్నత విద్యా సంస్థలు లేవని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యావకాశాలు పెంపొందించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏకలవ్య, కెజిబివి, కేంద్రీయ విద్యాలయ వంటి సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో వైద్య నిపుణులు కూడా అందుబాటులో లేరని, అందువల్ల ఏ అవసరం వచ్చిన విశాఖకు వెళ్లాల్సి వస్తోందని, నీతిఆయోగ్ ద్వారా జిల్లా కేంద్రంలో ఆధునిక వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఏ.ఎస్.ఆర్. జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, రంపచోడవరం పి.ఓ. కె.సింహాచలం, చింతూరు పి.ఓ. అపూర్వ భరత్, ట్రైనీ సహాయ కలెక్టర్ సాహిత్, పార్వతీపురం పి.ఓ. శ్రీవాత్సవ, రెండు జిల్లాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరకు కాఫీపై ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్ను కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్ పరిశీలించారు. ఏ.ఎస్.ఆర్ కలెక్టర్ దినేష్ కుమార్ ఆయనకు అరకు కాఫీ ప్రత్యేకతలను, ఈ ఉత్పత్తి మార్కెటింగ్ కోసం చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. కేంద్ర మంత్రికి అరకు కాఫీ ప్యాకెట్తో పాటు చింతూరు ఏజెన్సీ ప్రాంతంలోని కూనవరం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళలు చేతితో రూపొందించిన పట్టు చీరను బహూకరించారు. టస్సార్ సిల్క్ గా ఈ పట్టుకు గల ప్రత్యేకతను, ఈ చీర తయారీ విధానాన్ని చింతూరు ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ కేంద్ర మంత్రికి వివరించారు. దీనికి మంత్రి ప్రశంసలు అందిస్తూ వాటిని ప్రోత్సహిస్తున్న అధికారులను అభినందించారు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎమ్మెల్యేలు విజయచంద్ర, జయకృష్ణ కూడా కేంద్రమంత్రికి జ్ఞాపికలు బహూకరించారు.




## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం

- ప్రజల్లోకి వెళ్లి వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- జగన్ ప్రభుత్వ నిర్వాహకంతోనే విద్యుత్ భారాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



పల్నాడు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి శుక్రవారం నాడు మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 1.5 కోట్లతో నిర్మించిన జలాల్పూరం పరస రోడ్డును స్థానిక శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి మంత్రులు ప్రారంభించారు. అనంతరం రూ.1.75 కోట్లతో నిర్మించనున్న ఉంగుటూరు - కంభంపాడు రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుపరిపాలనలో - తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల అమల తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా క్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ప్రతీ పథకం కూడా అర్హులకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఎక్కడాలేని విధంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి రూ.33,000 కోట్లతో పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఒకే రోజు రూ.10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మ ఒడి ద్వారా ఇద్దరు పిల్లలకు నగదు సహాయం చేస్తానని మాటిచ్చిన జగన్మోహన్ రెడ్డి., ఒక్కరికే అమ్మ ఒడి వేసి రాష్ట్రంలోని పిల్లల తల్లులందరినీ మోసం చేశాడని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. కుటుంబ సాధికార సారథులు (కేఎస్ఎస్) ప్రతి ఇంటికీ వెళ్లి పథకాల అమలు తీరును ప్రజలకు వివరించి, వైసీపీ నేతల దుష్ప్రచారాన్నితిప్పి కొట్టాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి లబ్ధి జరిగేలా చూడాలని కేఎస్ఎస్ లకు సూచించారు. హింసా రాజకీయాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ దూరంగానే ఉంటుందని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు.

## నియామకాల్లో, పదోన్నతుల్లో రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలి

**హెచ్పీసీఎల్ సందర్శనలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్**

(సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి ): ఉద్యోగ నియామకాల్లో, పదోన్నతుల విషయంలో రిజర్వేషన్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని, ఎక్కడా అవకతకలు జరగడానికి తావులేకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఆదేశించారు. దిగువ స్థాయిలో ఉన్న వారికి అభివృద్ధి ఫలాలు అందేలా సహకారం అందించాలని సూచించారు. రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం ఉదయం మల్కాపురంలోని హెచ్పీసీఎల్ మహారత్న యూనిట్ ను సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. ముందుగా భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి బోర్డు కమిటీ సభ్యులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. నియామకాలు, పదోన్నతుల విషయంలో అనుసరిస్తున్న విధానాల గురించి ఆరా తీశారు. రోస్టర్ పాయింట్ విధానం అమలు ఏ విధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఉపాధి శిక్షణ, సీఎస్సార్ నిధుల వినియోగం, ఉద్యోగుల ప్రొబేషన్ విధానం, సంక్షేమం తదితర అంశాలపై లోతుగా చర్చించారు. ఈ క్రమంలో కంపెనీ ప్రతినిధులు హెచ్పీసీఎల్ వార్షిక టర్నోవర్, సాధించిన విజయాలు, మార్కెట్ స్థితి గతులను సభ్యుడికి వివరించారు. వివిధ అంశాలపై స్పందించిన ఆయన ఎస్సీలకు కేటాయించిన 15 శాతం రిజర్వేషన్ ప్రక్రియను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అర్హులకు ఏ విధంగా కూడా అన్యాయం జరగడానికి వీలులేదన్నారు. దిగువ స్థాయిలో ఉన్న వర్గాల వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని, అన్ని ఫలాలు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఉపాధి శిక్షణపై మరింత అవగాహన కల్పించాలని, ఎస్సీ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని చెప్పారు. ఎం.ఎస్.ఎం.ఈ. టెండర్ల ప్రక్రియలో అవకతకలు జరగ్గకుండా చూడాలన్నారు. ఉద్యోగులుగా చేరిన వారికి నిర్ణీత సమయంలో బేషరతుగా ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని సూచించారు. విద్యార్థుల పుస్తకాల పంపిణీ కోసం గతంలో ఏటా కేటాయించే రూ.12 లక్షల నిధులను పునరుద్ధరించాలని ఈడీ, సీజీఎంలను ఆదేశించారు.
ఎస్సీ, ఎస్టీల పేరుతో తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించిన వారిపై విచారణ చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద వెచ్చించే నిధులను ఎస్సీ, ఎస్టీ ప్రజలు నివసించే ప్రాంతాల్లో వినియోగించాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు, బోర్డు కమిటీ సభ్యులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.



**CHLOROPHYLL ORGANICS**

In Pursuance to the Order No 2900(E) Dated 24th October 2015 Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare Ministry of Agriculture, Govt of India. **CHLOROPHYLL ORGANICS** hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water Soluble Mixture of Fertilizers as per the specifications given below:

**LIST OF THE PRODUCTS**

| S.No | NAME OF THE FERTILIZERS | BRAND NAME |
|---|---|---|
| 1 | N:P:K 6:40:10 | IKON NILGIRI |
| 2 | N:P:K 13:40:13 | IKON GANGA |
| 3 | N:P:K 19:19:19 | IKON EQUAL |
| 4 | N:P:K 0:40:39 | IKON VASANTH |
| 5 | N:P:K 10:15:30:0.03B | IKON KSHETRA |
| 6 | N:P:K 17:30:30:5Mgo | IKON PRAANA |
| 7 | N:P:K 0:52:34 | IKON GUMTI |
| 8 | N:P:K 10:54:10 +1Mg | IKON SHAKA |
| 9 | N:P:K 12:06:22+12CaO | IKON HORTI III |
| 10 | N:P:K 14:35:14 | IKON SATTHA |
| 11 | N:P:K 15:25:10+0.1B+8S | IKON CANE II |
| 12 | N:P:K 28:28:0 | IKON MAYA |
| 13 | N:P:K 07:11:37 +3MgO | IKON SADHAKA |
| 14 | N:P:K 00:40:20+TE | IKON KOSI |
| 15 | N:P:K 12:12:36+TE | IKON GODAVARI |
| 16 | N:P:K 15:05:10+TE | IKON RANGOLI |
| 17 | N:P:K 20:20:20 +0.1Zn | IKON VIKAS |
| 18 | N:P:K 14:00:35 | IKON UNNATI |
| 19 | N:P:K 12:50:12+0.2B | IKON ANKURA |
| 20 | N:P:K 00:37:37 +0.2B | IKON PRATIPHAL |
| 21 | N:P:K 18:46:00+1MgO+1S | IKON ADHAR DAP |

In all the Grades mentioned above (a) Moisture is Maximum 0.5 per cent (by weight); (b) Total Chloride is less than 0.5 per cent (by weight); (c) Matter insoluable in water is less than 0.5 per cent (by weight); (d) Lead is less than 0.003 per cent (by weight); (e) Cadmium is less than 0.0025 per cent (by weight); (f) Arsenic is less than 0.01 per cent (by weight).

**CHLOROPHYLL ORGANICS**
Plot No:5/A/1, Sy No:148, Automotive Park, Kallakal(Vi), Manoharabad(Mdl), Medak(Dist), Telangana-502336. e-Mail: chlorophyll.organics@gmail.com Customer Care: 9100164474 Visit us at: www.chlorophyllorganics.com

## విష' కుట్ర వెనుక ఉక్రెయిన్..?

**రష్యా సైనికులను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు..**

**న్యూఢిల్లీ :** ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా పోరు సాగిస్తున్న రష్యన్ సైనికులకు కొత్త గుబులు పట్టుకుంది. ఇటీవల ఫ్రంట్ లైన్ లో ఉన్న నలుగురు సైనికులు తోటి సిబ్బంది కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. విషం కలిపిన నీళ్లను తాగడం వల్లే వారు మృతి చెందినట్లు తెలిసింది. ఇదే నీళ్లు తాగిన చాలా మంది సిబ్బంది ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రష్యా ఆక్రమిత దొనెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 'అవర్ వాటర్' పేరుతో ఉన్న ఈ నీళ్ల బాటిళ్లు మానవతా సాయం కింద ఈ ప్రాంతానికి వచ్చినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. క్రిమియాలోని సిమ్‌ఫెరోపోల్ నుంచి వీటిని పంపించినట్లు గుర్తించారు. ఈ బాటిళ్లను ఎవరు పంపారు? ఫ్రంట్‌లైన్ జవాన్ల చేతికి ఎలా వచ్చాయి? వాటిలో ఎవరు విషం కలిపారన్న కోణంలో దర్యాప్తు జరుపుతున్నట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. ఈ కుట్ర వెనుక ఉక్రెయిన్ హస్తం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం, సరకుల రవాణాకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ కోవర్ట్ ఆపరేషన్‌కు పాల్పడ్డారని రష్యన్ మిలిటరీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను ఉక్రెయిన్ వర్గాలు ఖండిస్తున్నాయి. సైనికుల డ్రగ్స్ వినియోగాన్ని దాచిపెట్టేందుకే మాస్కో ఈ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డాయి.

**ఉక్రెయిన్‌పై భారీ దాడులు**

ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రతను మరింత పెంచింది. శుక్రవారం 500 కేజీల భారీ గ్లైడ్ బాంబును ప్రయోగించింది. ఈ ఘటనలో ఇద్దరు పౌరులు మృతిచెందగా.. కనీసం 25 మంది గాయపడ్డారు. 50 దుకాణాలు, 13 నివాస భవనాలు ధ్వంసమయ్యాయి. అంతకుముందు గురువారం మాస్కోను లక్ష్యంగా చేసుకుని కీవ్ 100కి పైగా డ్రోన్లను ప్రయోగించింది. వీటిని సమర్థంగా కూల్చేసినట్లు రష్యా



## అందరినీ మించి బీహార్‌కు ఇళ్లు ఇచ్చాం

**మోతిహారి బహిరంగ సభలో ప్రధాని మోడీ -వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు - ప్రపంచ ఆధిపత్యంలో తూర్పు దేశాల పార్టిషిపేషన్ పెరిగింది**

**ఇండియాలోనూ తూర్పు రాష్ట్రాల శకం నడుస్తోంది - పశ్చిమ బెంగాల్‌లో మహిళకు రక్షణ కరువు**

**తృణమూల్ కాంగ్రెస్ దోషులను రక్షిస్తోంది.. బెంగల్ పర్యటనలో మమత పై ప్రధాని మోడీ ఫైర్..**

**మోతిహారి:** బిహార్ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మోతిహారిలో బుధవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తుండటం తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. న్యూజిలాండ్, సింగపూర్ దేశాల్లో ఉన్న జనాభాకు మించి బిహార్ ప్రజలకు ఇళ్లు ఇచ్చామని తెలిపారు.

'ఇది చంపారణ్ చారిత్రక గడ్డ. స్వాతంత్ర్య ఉద్యమంలో ఇక్కడి నుంచే గాంధీజీ ఒక కొత్త మార్గాన్ని నిర్దేశించారు. ఆ స్ఫూర్తితోనే ఇక్కడి నుంచి బిహార్‌కు సరికొత్త భవిష్యత్తును నిర్దేశించనున్నాం' అని మోదీ అన్నారు. ప్రపంచం వేగంగా 21వ శతాబ్దంలోకి దూసుకు వెళ్తోందని, ఒకప్పుడు అధికారం పాశ్చాత్య దేశాల చేతుల్లోనే ఉండేదని, ప్రస్తుతం తూర్పు దేశాల ఆధిపత్యం, పార్టిషిపేషన్ పెరిగిందని చెప్పారు. తూర్పు దేశాలు వేగవంతమైన అభివృద్ధిని అందిపుచ్చుకున్నాయని తెలిపారు. గ్లోబల్ డవలప్‌మెంట్‌లో తూర్పు దేశాలు ఏవిధంగా అడ్వాన్స్ అవుతున్నాయో, ఇండియాలోనూ తూర్పు రాష్ట్రాల శకం నడుస్తోందని అన్నారు.




**3.5 కోట్ల మందికి బ్యాంక్ అకౌంట్లు**

బీహార్‌లో 3.5 కోట్ల మందికి పైగా మహిళలకు బ్యాంకు అకౌంట్లు కల్పించామని, గత 1.5 ఏళ్లలో రాష్ట్రంలోని 24,000కు పైగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ.1000 కోట్లు సాయం అందించామని చెప్పారు. ప్రస్తుతం 20కి పైగా లక్‌పతి దీదీలు బిహార్‌లో ఉన్నారని అన్నారు.

**ముంబై తరహాలో పాట్నా**

రాబోయే రోజుల్లా పశ్చిమ భారతదేశంలో మోతిహారి పేరు మారమోగుతుందని, గురుగ్రామ్ తరహాలోనే గయలోనూ అవకాశాల కల్పన జరుగుతుందని, పుణె తరహాలో పాట్నాలోనూ పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని ప్రధాని చెప్పారు. సూరత్ లాగానే సంథాల్ పరగణ కూడా అభివృద్ధి జరుగుతుందన్నారు. జైపూర్ తరహాలో జల్‌పాయ్‌గురిలో టూరిజం అభివృద్ధి జరుగుతుందని, బెంగళూరులా బీర్‌భూమ్ ప్రగతి సాధిస్తుందని భరోసా ఇచ్చారు.

ప్రధాని తన పర్యనలో భాగంగా బిహార్‌లో రూ,7,200 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. పలు రైలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్-నవంబర్‌లో జరుగనున్నాయి. అయితే అధికారికంగా ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించాల్సి ఉంది. బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ తిరిగి ఎన్డీయా కూటమిగా పోటీ చేస్తుండగా, ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ఇండియా కూటమి భాగస్వాములుగా పోటీ చేస్తున్నాయి, 243 మంది సభ్యుల అసెంబ్లీలో ప్రస్తుతం ఎన్డీయేకు 131 మంది సభ్యులున్నాయి. బీజేపీకి 80, జేడీయూకు 45, హెచ్ఏఎం(ఎస్)కు నలుగురు సభ్యులు ఉన్నాయి. 12 మంది ఇండిపెండెంట్లు మద్దతిస్తున్నారు. విపక్ష ఇండియా కూటమికి 111 మంది సభ్యులుండగా, ఆర్జేడీకి 77 మంది, కాంగ్రెస్‌కు 19, సీపీఐ (ఎంఎల్)కు 111, సీపీఎంకు ఇద్దరు, సీపీఐకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు.



అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటిస్తూ అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల కోల్‌కతా గ్యాంగ్‌రేప్‌ని ఉద్దేశిస్తూ, నిందితులను కాపాడేందుకు అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ప్రయత్నిస్తోంది, పశ్చిమ బెంగాల్ అభివృద్ధిని అడ్డుకుంటోందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో రూ. 5,400 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడానికి ప్రధాని మోడీ ఆ రాష్ట్రంలో పర్యటించారు. మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, క్లీన్ ఎనర్జీని పెంచే లక్ష్యంతో చమురు, గ్యాస్, విద్యుత్, రైల్, రోడ్డు ప్రాజెక్టులను ప్రారంభించారు.

దుర్గాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "ఇక యువ వైద్యురాలు దారుణానికి(ఆర్జీకల్ మెడికల్ కాలేజ్ ఘటన) గురైనప్పుడు టీఎంసీ ప్రభుత్వం దోషులను రక్షించడంలో ఎలా పాలుపంచుకుందో మీరంతా చూశారు. మరో కాలేజీలో(కోల్‌కతా లా కాలేజ్ ఘటన) మరొక యువతిపై నేరం జరిగిన సంఘటన నుంచి ఇంకా దేశం కోలుకోలేదు. ఈ కేసుల్లో నిందితులకు టీఎంసీతో సంబంధాలు ఉన్నట్లు తేలింది" అని శాంతిభద్రతలు నిర్వహించడం, న్యాయం చేయడంలో టీఎంసీ విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని ఆరోపించారు.

ముర్షిదాబాద్ లాంటి అల్లర్లు పశ్చిమ బెంగాల్‌లోనే జరుగుతాయని, పోలీసులు ఏకపక్షంగా చర్యలు తీసుకుంటారని, రాష్ట్ర ప్రజల ప్రాణాలను ప్రభుత్వం కాపాడటం లేదని ప్రధాని ఆరోపించారు. టీఎంసీ వ్యాపారాల నుంచి డబ్బు దోచుకుంటుందని, రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని అడ్డుకుంటుందని విమర్శించారు. టీఎంసీ గుండా టాక్స్ విధిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## టీఆర్‌ఎఫ్‌ను ఉగ్ర సంస్థగా గుర్తించిన అమెరికా

**అమెరికా నిర్ణయాన్ని స్వాగతించిన భారత్**

పహల్గామ్‌లో నేరమేధం సృష్టించిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ( ను ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. అమెరికా తీసుకున్న చర్యను భారతదేశం శుక్రవారం స్వాగతించింది. ఈ ప్రయత్నం భారత్-అమెరికా ఉగ్రవాద నిరోధక ఆపరేషన్‌కు బలమైన సంకేతంగా ఉంటుందని అభివర్ణించింది. టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించడంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఆయన విభాగం చేసిన కృషిని ప్రశంసిస్తూ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరిగింది. 26 మందిని ముష్కరులు పొట్టనపెట్టుకున్నారు. అనంతరం పాకిస్థాన్‌పై భారత్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. ఇక మే 7న పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 100 మంది ఉగ్రవాదులను హతం చేశారు. అంతేకాకుండా పాకిస్థాన్‌లోని వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశారు. ఇక పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేత్.. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడారు. పహల్గామ్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. భారతదేశానికి అమెరికా బలమైన మద్దతును ప్రకటించారు. ఇక కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం కూడా వాషింగ్టన్‌లో పర్యటించింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో సమావేశం నిర్వహించింది. దాడికి ప్రతిస్పందనగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ఆయనకు వివరించింది. ఇదిలాఉండగా మహారాష్ట్రలో బీజేపీ, శివసేవ 2014 వరకు స్నేహంగా ఉండేవి. 25 ఏళ్ల పాటు కలిసి ఉన్న ఈ పార్టీల్లో 2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీట్ల సర్దుబాటు వల్ల విభేదాలు వచ్చాయి. చివరికి 2019 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన శివసేన బీజేపీకి హ్యాండ్ ఇచ్చింది. ఆ తర్వాత కాంగ్రెస్‌తో చేతులు కలిపింది. చివరికి రెండున్నరేళ్ల తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్ ఉద్ధవ్ ఠాక్రేపై ప్రతీకారం తీర్చుకున్నారు.2022లో ఏక్‌నాథ్ శిండేతో తిరుగుబాటు చేయించి శివసేన రెండు ముక్కలయ్యేలా చేశారు. ఆ తర్వాత మహారాష్ట్రలో శిండే నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రెండేళ్లకు పైగా ఆయనే సీఎంగా ఉన్నారు. ఆ తర్వాత 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి(బీజేపీంశివసేన(షిండే)ంఎన్‌సీపీ(అజిత్



పవార్)) అధికారంలోకి వచ్చింది. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్రం త్రిభాషా విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ అంశం తమిళనాడులో తీవ్ర వివదాం కాగా.. ఇప్పుడు మహారాష్ట్రలో కూడా వివాదం చెలరేగింది. విపక్షాలు, ప్రజల నుంచి తీవ్రంగా వ్యతిరేకత రావడంతో చివరికి మహారాష్ట్ర ప్రభుత్వం త్రిభాషా విధానంలో వెనక్కి తగ్గింది. అయితే తాజాగా ఫడ్నవీస్.. ఉద్ధవ్ ఠాక్రేను అధికార పక్షం వైపు రావాలని ఆహ్వానించడం, ఆ తర్వాత వీళ్లిద్దరూ సమావేశం కావడం చర్చనీయాంశమవుతోంది.

## డబ్ల్యూసీఎల్ 2025 ఆరంభం

**మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్- 20న ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ మ్యాచ్**

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2025 నేటి నుంచి ఆరంభం కానుంది. మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ తలపడనున్నాయి. బర్మింగ్‌హామ్ మైదానంలో రాత్రి 9 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది. జులై 20న ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ మ్యాచ్ జరగనుంది. ఇదే మ్యాచ్‌తో భారత్ తన ప్రయాణం ఆరంభించనుంది. బర్మింగ్‌హామ్ మైదానంలో రాత్రి 9 గంటలకు ఇండో-పాక్ మ్యాచ్ ప్రారంభం అవుతుంది. ఇండియా ఛాంపియన్స్ కెప్టెన్‌గా యువరాజ్ సింగ్ వ్యవహరిస్తున్నాడు. డబ్ల్యూసీఎల్.. మాజీ క్రికెటర్లకు సంబంధించిన టీ20 టోర్నమెంట్ అన్న విషయం తెలిసిందే.

17 మంది సభ్యులతో కూడిన ఇండియా ఛాంపియన్స్ టీమ్ ఇప్పటికే ఇంగ్లండ్ చేరింది. ఇంగ్లీష్ గడ్డపై మన లెజెండ్స్ ప్రాక్టీస్ ఆరంభించారు. సురేష్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్, శిఖర్ ధావన్, రాబిన్ ఉతప్ప, వినయ్ కుమార్, అంబటి రాయుడు, నమన్ ఓజా, ఆర్పీ సింగ్ వంటి మాజీ ప్లేయర్స్ జట్టులో ఉన్నారు. 2024లో జరిగిన తొలి ఎడిషన్‌లో పాకిస్తాన్‌ను ఓడించిన భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. 2025లో మరోసారి ఛాంపియన్‌గా నిలుస్తుందో లేదో చూడాలి.

ఈ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొంటున్నాయి. భారత్, ఇంగ్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలు డబ్ల్యూసీఎల్ 2025లో ఆడుతున్నాయి. జులై 18 నుంచి ఆగస్టు 2 మధ్య యునైటెడ్ కింగ్‌డమ్‌లోని నాలుగు వేదికలలో మ్యాచ్‌లు జరుగుతాయి. లీగ్ దశలో 15 మ్యాచ్‌లు ఉంటాయి. ప్రతి జట్టు మరొక జట్టుతో ఒకసారి ఆడుతుంది. లీగ్ దశ పూర్తయిన నాలుగు జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ఫైనల్ ఆగస్టు 2న జరగనుంది.

**వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 షెడ్యూల్:**

జూలై 18: ఇంగ్లాండ్ ఛాంపియన్స్ - పాకిస్తాన్ ఛాంపియన్స్ - ఎడ్జ్‌బాస్టన్ - రాత్రి 9 గంటలకు
జూలై 19: వెస్టిండీస్ ఛాంపియన్స్ -- దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ -ఎడ్జ్‌బాస్టన్ -సాయంత్రం 5 గంటలకు
జూలై 19: ఇంగ్లాండ్ ఛాంపియన్స్ - ఆస్ట్రేలియా ఛాంపియన్స్ -ఎడ్జ్‌బాస్టన్ - రాత్రి 9 గంటలకు
జూలై 20: ఇండియా ఛాంపియన్స్ - పాకిస్తాన్ ఛాంపియన్స్ - ఎడ్జ్‌బాస్టన్ - రాత్రి 9 గంటలకు
జూలై 22: ఇండియా ఛాంపియన్స్ - దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ - నార్తాంప్టన్ - సాయంత్రం 5 గంటలకు
జూలై 22: ఇంగ్లాండ్ ఛాంపియన్స్ - వెస్టిండీస్ ఛాంపియన్స్ - నార్తాంప్టన్- రాత్రి 9 గంటలు
జూలై 23: ఆస్ట్రేలియా ఛాంపియన్స్ - వెస్టిండీస్ ఛాంపియన్స్ - నార్తాంప్టన్ - రాత్రి 9 గంటలు
జూలై 24: ఇంగ్లాండ్ ఛాంపియన్స్ - దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ - లీసెస్టర్‌షైర్ - రాత్రి 9 గంటలకు
జూలై 25: పాకిస్తాన్ ఛాంపియన్స్ - దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ - లీసెస్టర్‌షైర్ - రాత్రి 9 గంటలకు
జూలై 26: ఇండియా ఛాంపియన్స్ - ఆస్ట్రేలియా ఛాంపియన్స్ - హెడింగ్లీ - సాయంత్రం 5 గంటలకు
జూలై 26: పాకిస్తాన్ ఛాంపియన్స్ -వెస్టిండీస్ ఛాంపియన్స్ -హెడింగ్లీ - రాత్రి 9 గంటలకు
జూలై 27: దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ - ఆస్ట్రేలియా ఛాంపియన్స్ - హెడింగ్లీ -సాయంత్రం 5 గంటలకు
జూలై 27: ఇండియా ఛాంపియన్స్ - ఇంగ్లాండ్ ఛాంపియన్స్ -హెడింగ్లీ - రాత్రి 9 గంటలకు
జూలై 29: ఆస్ట్రేలియా ఛాంపియన్స్ - పాకిస్థాన్ ఛాంపియన్స్ లీసెస్టర్‌షైర్ - సాయంత్రం 5 గంటలకు
జూలై 29: ఇండియా ఛాంపియన్స్ - వెస్టిండీస్ ఛాంపియన్స్ - లీసెస్టర్‌షైర్ - రాత్రి 9 గంటలకు
జూలై 31: సెమీఫైనలిస్ట్ 1 - సెమీఫైనలిస్ట్ 4 - ఎడ్జ్‌బాస్టన్ -సాయంత్రం 5 గంటలకు
జూలై 31: సెమీఫైనలిస్ట్ 2 - సెమీఫైనలిస్ట్ 3 - ఎడ్జ్‌బాస్టన్ -రాత్రి 9 గంటలకు
ఆగస్ట్ 2: ఫైనల్ - ఎడ్జ్‌బాస్టన్ - రాత్రి 9 గంటలకు




## పాకిస్తాన్ మీడియాకు అమెరికా షాక్

**ట్రంప్ పాకిస్థాన్ పర్యటన వార్తల్లో వాస్తవం లేదన్న వైట్ హౌస్ ఊహాగానాలు రాశాయని ఆగ్రహం**



**వాషంగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్‌లో పర్యటించనున్నట్లు పాకిస్థాన్ మీడియా గురువారం వార్తలు రాసుకొచ్చింది. దక్షిణాసియా పర్యటనలో భాగంగా ట్రంప్ సెప్టెంబర్ 18న ఇస్లామాబాద్‌లో పర్యటిస్తారని.. అనంతరం భారత్‌లో పర్యటిస్తారని కొన్ని పాక్ మీడియా ఛానళ్లు వార్తలు ప్రచారం చేశాయి. అంతేకాకుండా ఇంటర్‌నేషన్ మీడియా సంస్థలు కూడా ఊహాగానాలు వ్యక్తం చేసింది. ఆ వార్తలపై అమెరికా అధ్యక్షుడి భవనం వైట్‌హౌస్ స్పందించింది. పాకిస్థాన్‌లో ట్రంప్ పర్యటిస్తున్నట్లు వస్తున్న వార్తలను వైట్‌హౌస్ ఖండించింది. పాకిస్థాన్‌లో ట్రంప్ పర్యటన షెడ్యూల్ లేదని.. ఆ మీడియాలో ప్రసారం అవుతున్న వార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది. ప్రస్తుతానికైతే అలాంటి పర్యటన షెడ్యూల్ ఏదీ లేదని వైట్‌హౌస్ పేర్కొంది. ఇదిలా ఉంటే ట్రంప్ పర్యటన గురించి తమకు ఎటువంటి సమాచారం లేదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ కూడా తెలిపారు.

యుఎస్ వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ.. ట్రంప్ జూలై 25 నుంచి జూలై 29 వరకు స్కాట్లాండ్‌లో పర్యటించనున్నట్లు మీడియాకు వివరించారు. ఈ పర్యటనలో యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో ట్రంప్ వాణిజ్య చర్చలు జరుపుతారని లీవట్ పేర్కొన్నారు. టర్న్‌బెర్రీ, అబెర్డీన్‌ను ట్రంప్ సందర్శిస్తారని తెలిపింది. అమెరికా, -యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య మెరుగైన వాణిజ్య ఒప్పందం కోసమే ట్రంప్ పర్యటన కొనసాగుతుందని స్పష్టం చేసింది.

## మహారాష్ట్రలో మారుతున్న రాజకీయాలు..

**ఠాక్రే.. మళ్లీ బీజేపీతో కలవనున్నట్లు ప్రచారం -**

**మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ**



ముంబై: ప్రస్తుతం మహారాష్ట్రలో రాజకీయాలు మారిపోతున్నాయి. శివసేన (UBT) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే.. మళ్లీ బీజేపీతో కలవనున్నట్లు ప్రచారం నడుస్తోంది. గురువారం ఆయన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అవ్వడమే ఇందుకు ఉదాహరణగా తెలుస్తోంది. విధాన మండలి ఛైర్మన్ రామ్ శిండే కార్యాలయంలో వీళ్లిద్దరూ సమావేశమయ్యారు. 20 నిమిషాల పాటు వీళ్ల భేటీ జరిగింది. అధికార పక్షం వైపు రావాలని ఉద్ధవ్ ఠాక్రేను సీఎం ఫడ్నవీస్ ఆహ్వానించిన సంగతి తెలిసిందే. అది జరిగిన మరుసటి రోజే వీళ్లద్దరూ సమావేశం అయ్యారు. బుధవారం మహారాష్ట్ర అసెంబ్లీలో సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 వరకు మేము ప్రతిపక్షంలోకి వెళ్లే ఛాన్సే లేదన్నారు. అందుకే ఉద్ధవ్ ఠాక్రే అధికార పక్షం వైపు వచ్చే అవకాశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. ఆ తర్వాత ఉద్ధవ్.. ఫడ్నవీస్‌ను కలవడం ఇప్పుడు మహారాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయం అవుతోంది. ఉద్ధవ్ మళ్లీ బీజేపీతో కలవనున్నారని ప్రచారం కూడా సాగుతోంది.

## ఇండియా కూటమిలో విభేదాలు..

**కీలక సమావేశానికి ఆప్, టీఎంసీ డుమ్మా..**

**తాము కూటమిలో లేమని ప్రకటించిన కేజ్రీవాల్ పార్టీ..**




న్యూఢిల్లీ బీహార్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు, ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు కనిపిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21,2025 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జూలై 19న ఇండియా కూటమి నేతలు సమావేశం కావాలని భావిస్తున్నాయి. అయితే, ఈ సమావేశానికి ముందే, ఇండియా కూటమి నుంచి బయటకు వస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రకటించింది. మరోవైపు, గతేడాది అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని ఓడించేందుకు ఆప్, ఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్‌తో సహా అన్ని యూపీఏ పార్టీ ఇండియా కూటమి పేరుతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. అయితే, అన్ని పార్టీలు కలిసి వచ్చినా, మరోసారి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఇదిలా ఉంటే, తాము గతేడాది లోక్‌సభ ఎన్నికల విషయంలో పనిచేసిన మాట వాస్తమే కానీ, ఇప్పుడు కూటమిలో లేము అని ఆప్ కుండ బద్ధలు కొట్టింది.

ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నిర్వహించబోతున్న సమావేశానికి హాజరుకాబోవడం లేదని ఆప్ చెప్పింది. దీనిని బట్టి చూస్తే కూటమి బీటలు వారుతున్నట్లు తెలుస్తోంది. ఇకపై ఇండియా కూటమిలో తాము భాగం కాదని ఆప్ వెల్లడించింది.

## గాంధీల కోసం చాలా జైళ్లు వెయిటింగా

**రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై స్పందించిన అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ**



**న్యూఢిల్లీ :** అవినీతి కేసుల్లో తను జైలుకు వెళ్తారని ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై అసోం సీఎం హిమంత బిశ్వశర్మ ఘాటుగా స్పందించారు. భారత్లో గాంధీల కోసం చాలా జైళ్లు ఎదురు చూస్తున్నాయి అని కౌంటర్ ఇచ్చారు. రాహుల్ గాంధీ కేవలం ఒక ఎంపీ, ఆయన ఒక ముఖ్యమంత్రిని ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. 'ఈడీ రాబర్ట్ వాద్రాకు సంబంధించిన అనేక ఆస్తులను స్వాధీనం చేసుకుంది. దేశంలో గాంధీల కోసం చాలా జైళ్లు ఎదురుచూస్తున్నాయి. రాహుల్ గాంధీ నన్ను జైలులో నుంచే నన్ను అరెస్ట్ చేయగలడంట. ఆయన కేవలం ఒక ఎంపీ మాత్రమే. ఒక ముఖ్యమంత్రిని ఆయన ఎలా అరెస్ట్ చేస్తారు? కాంగ్రెస్ ఉద్యోగాల గురించి మాట్లాడదు, మన భూమి, మన సంస్కృతి గురించి మాట్లాడదు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఒకే ఎజెండాతో పోటీ చేస్తోంది. హిమంత బిశ్వ శర్మను జైలుకు పంపాలి. ఒకే లైన్లో మేనిఫెస్టో ఉండే ఇలాంటి పార్టీకి ఎవరు ఓటేస్తారు?' అని హిమంత వ్యాఖ్యానించారు.

**'రాహుల్ వ్యాఖ్యల వల్లే పోలీసులపై దాడి'**

ఇక రాహుల్ వ్యాఖ్యల కారణంగా తమ రాష్ట్రంలోని ఆక్రమణ దారులు రెచ్చిపోయి పోలీసులపైనే దాడి చేశారని సీఎం హిమంత శర్మ ఆరోపించారు. చయ్గావ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవాలని ఆక్రమణదారులను, ల్యాండ్ జిహాదీలను బహిరంగంగా రాహుల్ గాంధీ, ఖర్గే ప్రోత్సహించారు. అటవీ భూమిలో పునరావసం కల్పిస్తామని చెబుతున్నారు. అక్కడ ప్రజలకు పునరావసం కల్పించలేమని ఆయనకు అర్థం కావడం లేదు. ప్రజలు రాళ్లు రువ్వడం, కర్రలు, ఇతర ఆయుధాలతో పోలీసులను కొట్టడం మొదలు పెట్టారు. 21 మంది పోలీసులు గాయపడ్డారు. దీంతో వాళ్లకు వేరే మార్గం లేక కాల్పులు జరపడంతో ఒకరు మృతి చెందారు. మరొకరు చికిత్స పొందుతున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యులు ఎవరో తెలుసుకుంటాం' అని హిమంత బిశ్వ శర్మ అన్నారు.రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే చేసిన ప్రసంగాలను పోలీసులు పరిశీలించనున్నారని అసోం సీఎం తెలిపారు. విచారణలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పాత్ర ఉన్నట్లు తేలితే పోలీసులు చర్యలు తీసుకుంటారు. రాహుల్ గాంధీ ఒక విదేశీయుడు. ఆయన ప్రతిసారీ విదేశాలకు వెళ్తాడు. వాస్తవానికి ఎక్కడికి వెళ్తాడో ఎవరికీ తెలియదు. ఆయన జార్జ్ సోరోస్ వ్యక్తిగా పనిచేస్తున్నారు. అసోం పీసీసీ అధ్యక్షుడు కూడా విదేశీ అంశమే. వీరిద్దరూ అత్యంత ప్రమాదకరమైన స్థాయిలో విదేశీ ప్రభావం కలిగిన వ్యక్తులు' అని హిమంత ఆరోపించారు.

## త్వరలో భారత్-కెనడా హైకమిషనర్ల నియమకం

**భారత్- కెనడా దేశాల సంబంధాలపై రణ్‌ధీర్ జైస్వాల్ కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ : రెండేళ్లుగా స్తబ్దుగా ఉన్న భారత్-కెనడా సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు మళ్లీ ప్రారంభమయ్యామని విదేశాంగ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. ఇరు దేశాలు హైకమినర్లను నియమించే పనిలో ఉన్నాయని వెల్లడించింది. భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. 'జీ7 సదస్సు సందర్భంగా కెనానాస్కిస్లో ప్రధాని స్థాయిలో సమావేశం జరిగింది. అక్కడు ఇరు దేశాల నేతలు భారత- కెనడా సంబంధాల ప్రాముఖ్యతను, మళ్లీ పునరుద్ధరించే విషయంపై చర్చించారు.

# మీరు కూడా శ్రీవారి సేవలో...

## టీటీడీలో విస్తరిస్తున్న శ్రీవారి సేవకుల సేవలు!



**శ్రీవారి సేవా స్వచ్ఛంద సేవ - "కర్తవ్యం - క్రమశిక్షణ - భక్తి" అనే మూడు 'డి'ల భావనతో అభివృద్ధి చేయబడింది శ్రీవారి వెంకటేశ్వరుని నివాసమైన తిరుమలను ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు సందర్శిస్తారు. దేశంలోని సుదూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు మెరుగైన సేవలను అందించే ఉద్దేశ్యంతో, తిరుమల తిరుపతి దేవస్థానం నవంబర్ 1, 2000న "శ్రీవారి సేవ" స్వచ్ఛంద సేవను ప్రారంభించింది. ప్రారంభ రోజుల్లో కేవలం 200 మంది స్వచ్ఛంద సేవకులతో ప్రారంభమైన ఈ సేవను ఇప్పటివరకు దాదాపు నాలుగు లక్షల 30 వేల మంది సేవకులు గత 12 విజయవంతమైన సంవత్సరాల్లో శ్రీవారి సేవలో సేవలందించారు. మూడు 'డి'ల భావనతో అభివృద్ధి చేయబడిన శ్రీవారి సేవ, తోటి యాత్రికులకు నిస్వార్థ సేవను అందించే గొప్ప బోధనతో ముందుకు సాగనుంది.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, శ్రీవారి సేవలను మరింత మెరుగుపరచడానికి టీటీడీ అధికారులు కొత్త మార్పులు తీసు కువచ్చారు. భక్తులకు మంచి సేవలు అందించాలనే లక్ష్యంతో, శ్రీ సత్య సాయి సేవా సంస్థ, ఇషాఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలను సంద ర్శించి అధ్యయనం చేశారు. ఈ మార్పులు ఏప్రిల్ 30 నుండి కొత్త అప్లికేషన్ ద్వారా అమలులోకి రానున్నాయి. శ్రీవారి సేవలో నాణ్యతను పెంచడానికి టీటీడీ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. సీనియర్ సేవకులు గ్రూప్ లీడర్లుగా ఉంటారు. గత రెండు సంవత్సరాలలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు కూడా సేవలో పాల్గొనవచ్చు. ఇప్పటికే చాలా విభాగాలలో వారం రోజుల ప్రాతిపదికన వస్తున్న శ్రీవారి సేవకుల సేవలను వినియోగిం చుకుంటున్న టీటీడీ మరో నూతన సేవను సీనియర్ సేవక్ పేరుతో ప్రారం భించింది. ఇందులో 45 నుండి 70 సంవత్సరాల వయసు కలిగిన స్త్రీ, పురుషులకు అవకాశం కల్పిస్తున్నారు. వ్యక్తిగతంగా బుక్ చేసుకునే ఈ సీనియర్ సేవక్ ను మూడు డివిజన్లు గా విభజించారు.

15..30..90 రోజులు నిరవధికంగా శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే అవ కాశం కల్పించారు. 15 రోజుల వారికి రెండు పర్యాయములు, 30 రోజుల వారి కి మూడు , 90 రోజుల వారికి తొమ్మిది సార్లు శ్రీవారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. సీనియర్ సేవక్ లలో కొందరిని సాధారణ సేవకుల గ్రూపు లకు సూపర్వైజర్లుగా నియమించి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తారు. గ్రూప్ లీడర్స్ అని పిలుస్తారు. వీరు 15 రోజులు, ఒక నెల లేదా మూడు నెలల వ్యవధిలో సేవ చేయడానికి ఆన్లైన్లో ఎంపిక చేసుకోవచ్చు. ఈ గ్రూప్ లీడర్లు శ్రీవారి సేవకుల పనిని చూసుకుంటారు. సేవకులకు హాజరు తీసుకోవడం, ప్రతి ఒక్కరి పనితీరును మూల్యాంకనం చేయడం వంటి బాధ్య తలు నిర్వహిస్తారు. అంటే, ఎవరు ఎలా పనిచేస్తున్నారో గమనించి రేటింగ్ ఇస్తారు. కనీసం పదో తరగతి చదివిన పురుషులు పరకామణి సేవలో పాల్గొనవచ్చు. దీని కోసం ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చు. ఈ మేరకు ఆన్ లైన్ ద్వారా పరకామణి సేవను బుక్ చేసుకోవచ్చు." అని అధికారులు తెలిపారు. ఈ మార్పుల ద్వారా శ్రీవారి సేవ మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు. సేవకులు భక్తులకు అందించే సేవల ఆధారంగా ఎక్సలెంట్, గుడ్, యావరేజ్ అని మూడు గ్రేడ్లు గా సూపర్వైజర్లు గుర్తిస్తారు. ఇందులో ఎక్సలెంట్, గుడ్ గుర్తింపు పొందిన సేవకులకు వైకుంఠ ఏకాదశి, బ్రహ్మోత్సవాలు లాంటి పర్వదినాలలో సేవలకు అవకాశం కల్పిస్తూ టీటీడీ స్వయంగా ఆహ్వానిస్తుంది. మరోవంక, వారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై టీటీడీ కసరత్తు ప్రారంభించింది. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్ శ్రీవారి సేవ, ఎన్ఆర్ఐ సేవ, గ్రూప్ సూపర్వైజర్ల సేవల కార్యాచరణ పురోగతి గురించి సుదీర్ఘ%శీ%గా అధ్యయనం చేస్తున్నారు. ఐఐఎం-అహ్మదాబాద్ బృందంచే గ్రూప్ సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని ఈఓ ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐటీ డిపార్ట్మెంట్ పవర్ పాయింట్ ద్వారా గ్రూప్ సూపెర్వైసర్ కొరకు రూపొందించిన అప్లికేషన్ ను చూపించారు. దశాబ్దాల క్రితం వందల మందితో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం నిత్యం 3 వేల మందికి పైగా చేరింది. ఈ సంఖ్యను అయిదారు వేల మందికి పెంచేందుకు టీటీడీ రకరకాల నూతన సేవల పేరుతో ప్రణా ళికలు సిద్ధం చేస్తోంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వరాహ స్వామి రెస్ట్ హౌ స్ సమీపంలో రూ. 200 కోట్లతో రెండు భారీ నూతన భవనాలను నిర్మిం చారు. స్త్రీ, పురుషులకు వేరువేరుగా నిర్మించిన ఈ భవంతులలో టీటీడీ అత్యా ధునిక సౌకర్యాలను ఏర్పాటు చేసింది. టీటీడీలో దశాబ్దాలుగా పోస్టుల భర్తీ చేయకపోగా వేల సంఖ్యలో పదవీ విరమణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రాబోవు రోజులలో టీటీడీలోని అన్ని విభాగాల్లో శ్రీవారి సేవకుల సేవలే కీలకం కానున్నాయి.

**భక్తి సేవలో పాల్గొనడం:**

ఈ సేవ భక్తులకు తోటి యాత్రికులకు సేవ చేయడానికి మరియు భక్తి సేవలో పాల్గొనడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. గ్రంథాల ప్రకారం, గర్భగుడిలో స్వామిని పూజించడం ద్వారా మాత్రమే కాకుండా ఆయన భక్తులకు సేవ చేయడం ద్వారా కూడా దైవిక కృపను పొందవచ్చు. అందువల్ల, శ్రీవారి సేవ తన భక్తులకు నిస్వార్థ సేవ చేయడం ద్వారా స్వామిని పూజించడం వల్ల కలిగే అదనపు ప్రయోజనాన్ని నిర్ధారిస్తుంది.



**శ్రీవారి సేవకులు కోసం డ్రెస్ కోడ్**

పురుషులు - తెల్ల చొక్కా మరియు తెల్ల ప్యాంటు / ధోతి లేదా కుర్తా-పైజామా.
మహిళలు - సేవలో ఉన్నప్పుడు మెరూన్ బార్డర్తో నారింజ రంగు చీర.
గమనిక: మహిళా సేవకులు నైట్ గౌన్లు ధరించకూడదు మరియు పురుష వాలంటీర్లు వారి వసతి కేంద్రాలలో రాత్రి సమయంలో షార్ట్స్ ధరిస్తారు.
శ్రీవారి సేవకులు కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్
భక్తులు వారి మొబైల్ నంబర్తో నమోదు చేసుకోవాలి.
టీమ్ లీడర్గా మిమ్మల్ని మీరు చేసుకున్న తర్వాత మీరు కొత్త సేవకులను జోడించవచ్చు.
10 మరియు అంతకంటే ఎక్కువ మంది బృందాన్ని జోడించిన తర్వాత, మీరు సేవా తేదీని ఎంచుకోవచ్చు.
శ్రీవారి సేవ కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లింక్: శ్రీవారి సేవకులు.

**నమోదు చేసుకోవడం లేదా నమోదు చేసుకోవడం ఎలా:**

శ్రీవారి సేవకులుగా తోటి యాత్రికులకు నిస్వార్థ సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్న భక్తులు కనీసం ఒక నెల ముందుగానే ఈ క్రింది చిరునామాకు లేఖ రాయాలి - ప్రజా సంబంధాల అధికారి, తిరుమల తి౦పతి దేవస్థానాలు %ఝణ% పరిపాలనా భవనం K.T . రోడ్, తిరుపతి, AP, 517501ఫోన్ నెం.0877 - 2264392

వారు ప్రొసీడింగ్స్ కాపీని PRO కార్యాలయం నుండి ఒక దరఖాస్తు ఫారమ్ లేదా వారి మొబైల్ ఫోన్లో SMSతో పాటు పొందుతారు.
టీమ్ లీడర్ దరఖాస్తు ఫారమ్ యొక్క జిరాక్స్ కాపీలను తీసుకొని దానిని తన సభ్యులకు పంపిణీ చేయాలి, దానిని నింపి శ్రీవారి సేవా సదన్ కార్యాలయానికి సేవ కోసం రిపోర్ట్ చేస్తున్నప్పుడు పాస్పోర్ట్ సైజు ఫోటో మరియు ID ప్రూఫ్తో పాటు తీసుకురావాలి.
లేదా టీమ్ లీడర్ SMS అందుకుంటే, అతను లేదా ఆమె తన బృందంలోని ప్రతి సభ్యుని ఫోటో మరియు ID-ప్రూఫ్ను శ్రీవారి సేవా సదన్కు సేవ కోసం రిపోర్ట్ చేస్తున్నప్పుడు తీసుకురావాలి మరియు తిరుమలలోని దరఖాస్తు ఫారమ్లను నింపాలి.
సేవ కోసం రిపోర్ట్ చేస్తున్న శ్రీవారి సేవకుల ఫోటోలు బయో-మెట్రిక్ కెమె రాలలో బంధించబడుతున్నాయి మరియు ప్రతి వ్యక్తి యొక్క డేటాను కార్యాలయంలో నిర్వహిస్తున్నారు.
వాలంటీర్లకు తరువాత వారి గుర్తింపు అయిన నారింజ రంగు స్కార్ఫ్లు జారీ చేయబడతాయి మరియు వారి సేవ పూర్తయ్యే వరకు వారు వాటిని జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుం. వారి సేవ పూర్తయిన తర్వాత వారు స్కార్ఫ్ను తిరిగి అందజేస్తారు

**శ్రీవారి సేవకులకు మార్గదర్శకాలు:**

ప్రతి సమూహంలో కనీసం 10 మంది సభ్యులు ఉండాలి
జట్టు నాయకులు పిల్లలు, వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను సేవ కోసం తీసుకురావద్దు
శ్రీవారి సేవకులు సేవకు రిపోర్టింగ్ చేసేటప్పుడు సూచించిన యూనిఫాం అంటే పురుషులు తెల్ల ప్యాంటు మరియు తెల్ల చొక్కా, మహిళలు అదే రంగు బ్లౌజ్తో ఆకుపచ్చ చీర ధరించాలి మరి యు వారి పేర్కొన్న మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి
శ్రీవారి సేవకులు వారికి కేటాయించిన చోట సేవ చేయాలి మరియు ఆలయ విధులను నిర్వర్తించాలని పట్టుబట్టకూడదు
శ్రీవారి సేవ పూర్తిగా స్వచ్ఛంద సేవ. సభ్యుల నుండి డబ్బు వసూలు చేయడం లేదా ఆలయ విధులకు డబ్బు అందిం చడం చట్టవిరుద్ధం. ఎవరైనా దోషులుగా తేలితే, మొత్తం బృందాన్ని రెండేళ్ల పాటు బ్లాక్ లిస్ట్ చేస్తారు
పురుష మరియు మహిళా సేవకులకు లాకర్, బెడ్ షీట్ మరియు మ్యాట్స్ సౌకర్యంతో ప్రత్యేక వసతి కల్పించబడింది మరియు వారు వారి వారి వసతి గృహాలలో మాత్రమే బస చేయాలి
తిరుమలలోని శ్రీవారి సేవా సదన్లో మహిళా శ్రీవారి సేవకులకు వసతి కల్పించబడింది, పురుష సేవకులకు %ూాజ ×××%లోని హాల్ నంబర్ 7 మరియు 8లలో వసతి కల్పించబడింది
తిరుమలలోని ఆస్థాన మండపంలో ప్రతి శుక్రవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య జరిగే కౌన్సెలింగ్ తరగతుల్లో శ్రీవారి సేవకులు పాల్గొనాలి



**శ్రీవారి సేవకులకు సౌకర్యాలు:**

వసతి: 2500 కంటే ఎక్కువ మంది శ్రీవారి సేవకులకు లింగ పరంగా వసతి కల్పించబడింది. దాదాపు 750 మంది స్వచ్ఛంద సేవకులు ఉన్న శ్రీవారి సేవా సదన్లో మహిళా సేవకులకు వసతి కల్పిస్తుండగా, దాదాపు 400 మంది స్వచ్ఛం ద సేవకులు ఉన్న PAC IIIలోని హాల్ నంబర్ 7 మరియు 8లలో పురుష స్వచ్ఛంద సేవకులకు వసతి కల్పించబడింది.

ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలు, వేసవి సెలవులు, వైకుంఠ ఏకాదశి వంటి ఉత్సవాల సమయంలో 2500 మందికి పైగా శ్రీవారి సేవా వాలం టీర్లను సేవలందించడానికి ఆహ్వానిస్తున్నారుబీ %ూాజ ××%లోని హాల్స్ నెం.5, 6, 7 మరియు 8లలో అదనపు వసతి కల్పించబడింది, ఇక్కడ దాదాపు 500 మంది వాలంటీర్లు బస చేయవచ్చు. ప్రతి వాలంటీర్కు ఉచితంగా లాకర్లు అందించబడతాయి మరియు వారు తాళం మరియు కీలను స్వయంగా తీసుకు వస్తారు కాబట్టి వారు లాకర్లకు రూ. 200/- జాగ్రత్త డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేదు.

దర్శన్: శ్రీవారి సేవా వాలంటీర్లు ఒక వారం పాటు సందర్శించే యాత్రికులకు స్వచ్ఛంద సేవ చేయాలి. ఎనిమిదవ రోజు సుపథం ప్రవేశం ద్వారా వారికి ఉచిత దర్శనం కల్పించబడుతుంది.

లడ్డు ప్రసాదం: శ్రీవారి సేవకులకు ఒక్కొక్కరికి రూ. 10 సబ్సిడీ ధరకు మూడు లడ్డూలు అందిస్తున్నారు.

**శ్రీవారి సేవ - టిటిడికి సహాయక విభాగం:**

శ్రీవారి సేవా స్వచ్ఛంద సేవ టిటిడికి యాత్రికుల రద్దీ



నిర్వహణలో మరియు మానవశక్తి సంక్షోభాన్ని పూడ్చడంలో పరిపాలనా యంత్రాంగంలో ముఖ్యమైన సహాయక సంస్థలలో ఒకటిగా మారింది. శ్రీవారి సేవకుల సేవలను తిరుమల లోని డజనుకు పైగా ప్రాంతాలలో ఉ పయోగించారు, వీటిలో నిఘా, ఆరోగ్యం, అన్నప్రసాదం, ఉద్యానవనం, వైద్యం, లడ్డూ ప్రసాదం, ఆలయం, రవాణా, కళ్యాణకట్ట, పుస్తక దుకాణాలు మొదలైనవి ఉన్నాయి.

పరాకామణి సేవ: శ్రీవారి సేవకు యాత్రికుల నుండి అఖండ స్పందన వచ్చిన తరువాత, టిటిడి పరకామణి సేవ అనే కొత్త సేవను ప్రారంభించింది, ఇక్కడ శ్రీవారి హుండిలో అనేక మంది యాత్రికులు సమర్పించిన కరెన్సీ కానుకల లెక్కింపు మరియు లెక్కింపు జరుగుతుంది. ప్రభుత్వ రంగ, జాతీయ బ్యాంకులు మరియు భీమా సంస్థల నుండి 35-65 సంవత్సరాల మధ్య వయస్సు గల పదవీ విరమణ చేసిన లేదా సేవలో ఉన్న ఉద్యోగుల కోసం ఉద్దేశించిన ఈ ప్రత్యేక సేవను టిటిడి ఆగస్టు 17, 2012న ప్రారంభించింది. ఇప్పటివరకు నాలుగు దక్షిణ భారత రాష్ట్రాల నుండి 117 బ్యాచ్లలో 5700 మంది సేవకులు పరకామణి సేవలో పాల్గొన్నారు.

లడ్డు ప్రసాద సేవ: ధర్మ దర్శనం (ఉచిత) మరియు దివ్య దర్శనం (పాదచారుల మార్గం) యాత్రికుల కోసం లడ్డు టోకెన్లను జారీ చేస్తున్న మరో వినూత్న సేవ లడ్డు ప్రసాద సేవను టిటిడి జనవరి 13, 2013న ప్రారంభించింది. సాధా రణంగా టిటిడి పైన పేర్కొన్న దర్శన వర్గాలను ఇష్టపడే ప్రతి యాత్రికుడికి లడ్డుకు రూ. 10 సబ్సిడీ రేటుతో లడ్డు టోకెన్పై రెండు లడ్డులను అందిస్తుంది. లడ్డు ప్రసాద సేవకులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ %×% కౌంటర్లలో ఈ యాత్రికులకు ఈ టోకెన్లను జారీ చేస్తారు. మార్గదర్శకాలు పరకామణి సేవ మాదిరిగానే ఉంటాయి. ఇప్పటివరకు 74 బ్యాచ్లలో 1282 మంది సేవకులు సందర్శించే యాత్రికులకు అద్భుతమైన సేవలను అందించారు.

నేడు శ్రీవారి సేవ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 50 వేలకు పైగా సేవకులతో టిటిడి యొక్క ప్రధాన సహాయక సంస్థలలో ఒకటిగా మారింది. రాబోయే సంవత్సరాల్లో, తిరుమలలో రూ. 70 కోట్ల అంచనా వ్యయంతో ఒకేసారి దాదాపు 4000 మంది శ్రీవారి సేవకులను ఉంచడానికి ఒక భారీ భవన సముదాయాన్ని నిర్మించాలని టిటిడి ఆలోచిస్తున్నందున శ్రీవారి సేవ మరింత స్థాయికి చేరుకుంటుంది. యోగా, ధ్యానం మరియు యాత్రికుల సేవపై ఓరియంటేషన్ తరగతిపై ప్రతిరోజూ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడానికి టిటిడి ఈ భవనంలో ప్రత్యేక సమావేశ మరియు ప్రార్థన మందిరాన్ని కూడా ప్లాన్ చేస్తోంది. తిరుపతిలోని దాని ఉప దేవాలయాలు, రైల్వే మరియు బస్ స్టేషన్లలో కూడా ఈ సేవా భావనను వ్యాప్తి చేయడానికి టిటిడి సిద్ధంగా ఉంది.

బి.వి.రమణ 94407 40015

### భక్తులు యాత్రికులకు సేవ చేయగలిగే ప్రాంతాలు




1. అన్నదానం. 2. క్యూ లైన్లు. 3. కల్యాణ కట్ట. 4. తోటలు. 5. లడ్డూ కౌంటర్లు. 6. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 7. ఉచిత బస్సు. 8. యాత్రికుల సౌకర్యాల సముదాయాలు (యాస్త్రిసదన్స్). 9 . సమాచార కేంద్రాలు. 10. విజిలెన్స్. 11. ఆరోగ్యం. 12. సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్ 3. శ్రీవారి తులాబారం. 14. బస్ స్టాప్లు. 15. పుష్కరిణి మొదలైనవి.



### ఎన్నారైల ఉత్సాహం



శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించడం చాలా గొప్ప విషయమని ఈవో జె శ్యామల రావు అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాల నుండి శ్రీవారి సేవకులు తిరుమలకు వచ్చి సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల నిపుణులైన ఎన్.ఆర్.ఐలు కూడా స్వచ్ఛందంగా సేవలు అందించడానికి ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు. టీటీడీలో శ్రీవారి సేవలను ప్రపంచవ్యాప్తం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈవో జె శ్యామల రావు అధికారులను ఆదేశించామన్నారు. వైద్య రంగంలోని వివిధ విభాగాల వైద్యులతో పాటు ఇతర రంగాల నిపుణులు కూడా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఈవో తెలిపారు.

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# 'సార్ మేడమ్'
## హైలీ ఎంటర్‌టైనింగ్ ట్రైలర్



వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా 'సార్ మేడమ్'. "A Rugged Love Story" అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విదిదలైన 'సార్ మేడమ్' టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ 'సార్ మేడమ్' ట్రైలర్ రిలీజ్ చేశారు. ''నాతో వస్తే లైఫ్ ఎలా ఉంటుందో ఆలోచించకుండా నేనే కావాలని వచ్చేశావు. మా అమ్మానాన్నే నన్ను ఇలా చూసుకోలేదని వాళ్ళే తిట్టుకునే విధంగా నిన్ను చూసుకుంటా' అని విజయ్ సేతుపతి డైలాగ్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ మధ్య వచ్చే గొడవలు చాలా ఎంటర్టైనింగ్ గా ఉన్నాయి. పెళ్లి చూపులు, పెళ్లి లాంటి బ్యూటిఫుల్ ఎమోషన్స్ తో మొదలైన ట్రైలర్ 'మమ్మల్నిద్దర్నీ విడదీసేయండి' అని నిత్యామీనన్ చెప్పిన డైలాగ్ తో ఊహించని మలుపు తీసుకోవడం ఇంట్రెస్టింగ్గా ఉంది. పరోటా మాస్టర్ గా విజయ్ సేతుపతి కనిపించిన సీన్స్ నవ్వులు పూయించాయి. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లో మాస్ యాక్షన్ కూడా ఉండడం మరింత క్యూరియాసిటీ పెంచింది. విజయ్ సేతుపతి మరోసారి తన సహజమైన నటనతో ఆకట్టుకున్నారు. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ కెమిస్ట్రీ స్పెషల్ హైలట్ గా నిలిచింది. డైరెక్టర్ పాండిరాజ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అందించారని ట్రైలర్ చూస్తే అర్ధమౌతోంది. సంతోష్ నారాయణన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ ఫన్, ఎమోషన్ ని మరింతగా ఎలివేట్ చేసింది. డిఓపి ఎం సుకుమార్ అందించిన విజువల్స్ బ్యూటీఫుల్ గా వున్నాయి. ఫ్యామిలీ ఎమోషన్, ఫన్, రగ్గడ్ లవ్ స్టోరీ, మాస్ యాక్షన్ తో 'సార్ మేడమ్' ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది.

# "ట్రాన్: ఆరీస్" ట్రైలర్ విడుదల



డిస్నీ నుంచి వస్తున్న మెగా సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ "ట్రాన్: ఆరీస్" తాజాగా ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ట్రోన్ సిరీస్‌లో ఇది మూడవ భాగం కాగా, టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌తో రూపొందిన ఈ ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా కథలో ఓ ఏఐ ప్రోగ్రామ్ ఆరీస్ మానవుల ప్రపంచంలోకి అడుగుపెట్టి అక్కడ ఏం చేయబోతున్నాడన్నదే ప్రధాన ప్లాట్. ఆకాడమీ అవార్డ్ విన్నర్ జారెడ్ లేటో ఆరీస్ పాత్రలో మెరిసిపోనున్నాడు. అలాగే, జెఫ్ బ్రిడ్జస్ మరోసారి ట్రాన్ యూనివర్స్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వడం అభిమానులకు స్పెషల్ ట్రీట్. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్, విఎఫ్ఎక్స్ అన్నీ అద్భుతంగా ఉండటంతో, సినిమా స్థాయిపై హైప్ పెరుగుతోంది. ముఖ్యంగా నైన్ ఇంచ్ నెల్స్ రూపొందించిన "As Alive As You Need Me To Be" అనే పాట ఇప్పటికే మ్యూజిక్ లవర్స్‌లో వైరల్ అవుతోంది. ట్రాన్: ఆరీస్ సినిమా అక్టోబర్ 10, 2025న తెలుగు, హిందీ, తమిళం, ఇంగ్లీష్ భాషల్లో ఇండియన్ థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. దాదాపు పదేళ్ల తర్వాత ట్రాన్ సిరీస్‌కు వచ్చిన ఈ సరికొత్త వర్షన్‌పై గ్లోబల్ లెవెల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'కింగ్‌డమ్' నుంచి హృదయాన్ని తాకే భావోద్వేగ గీతం



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'కింగ్‌డమ్'. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, 'హృదయం లోపల' గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతం 'అన్న అంటేనే' విడుదలైంది. 'కింగ్‌డమ్' నుంచి 'అన్న అంటేనే' గీతాన్ని బుధవారం(జూలై 16) సాయంత్రం విడుదల చేశారు నిర్మాతలు. ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. 'కింగ్‌డమ్' కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా 'అన్న అంటేనే' గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ, బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే 'అన్న అంటేనే'. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. 'అన్న అంటేనే' గీతాన్ని అనిరుధ్ స్వరపరచడంతో పాటు ఆలపించడం విశేషం. తనదైన సంగీతంతో, గాత్రంతో అనిరుధ్ మరోసారి కట్టిపడేశారు. వరుస బ్లాక్‌బస్టర్ గీతాలను అందిస్తూ, పాట పాటకు తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న అనిరుధ్.. ఇప్పుడు ఈ భావోద్వేగ గీతంతో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. కృష్ణకాంత్ అందించిన సాహిత్యం అందరినీ కదిలించేలా ఉంది.

# 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఫస్ట్ సింగిల్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్టైనర్ ఆంధ్రా కింగ్. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి వివేక్ మెర్విన్ సంగీతం అందించారు. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు. ప్రేమకు హార్ట్ బీట్ ఉంటే అది 'నువ్వుంటే చాలే' లాగానే వుంటుంది. ఈ మెస్మరైజ్ సాంగ్ ఫస్ట్ నోట్ నుంచే మనల్ని అలరిస్తోంది. మ్యూజికల్ మ్యాజిక్, ఆర్కెస్ట్రేషన్, అకౌస్టిక్స్ అద్భుతంగా వున్నాయి. ఇది వెంటనే ఆల్-టైమ్ ఫేవరెట్ లవ్ సాంగ్స్ ప్లేలిస్టు లో చేరుతుంది. రామ్ పోతినేని తొలిసారిగా లిరిక్ రైటర్ గా మారారు. నువ్వుంటే చాలే పాటలోని సాహిత్యం పోయెటిక్ గా వుంది. ప్రతిలైన్ మనసుని తాకుతుంది. ప్రేమ నిజమైన నిర్వచ నాన్ని కనుగొనడానికి హీరో చేసే ప్రయాణంలా అనిపిస్తుంది. ప్రేమని నిర్వచించలేమని, కేవలం అనుభవించగలమని తెలియ జేస్తోంది. ఈ పాట ఒక చిన్న కథలా అనిపిస్తుంది. ఇది భావోద్వేగాలతో ప్రయా ణించే అను భూతిని ఇస్తుంది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ వోకల్స్ కట్టిపడే శాయి. కోరస్‌లోని వోకల్ లేయర్స్ అద్భుతంగా వున్నాయి. హుక్ ఫ్రేజ్ మెమరబుల్‌గా వుంది. అద్భుతమైన రియల్ లోకేషన్స్ షూట్ చేసిన ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లాగా కనిపిస్తుంది. రామ్ చర్మిషా, భాగ్యశ్రీ ఎలిగెన్స్ కలిసి, వారి కెమిస్ట్రీ ప్రేమని అనుభూతి చెందేలా చేసింది.

# 'సుమతీ శతకం'
## ఫస్ట్ లుక్ పోస్టర్



బిగ్ బాస్ అమర్ దీప్ హీరోగా 'సుమతీ శతకం' అనే చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ మేరకు'సుమతీ శతకం' ఫస్ట్ లుక్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. వింటేజ్ విలేజ్ డ్రామా, లవ్ స్టోరీలా ఈ చిత్రాన్ని కొమ్మాలపాటి శ్రీధర్ సమర్ప ణలో కొమ్మాల పాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ఎం.ఎం. నాయుడు దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి హీరోయిన్ సయాలీ పాత్రకు సంబంధించిన లుక్ రివీల్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ను చూస్తుంటే ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఇక త్వరలో టీజర్‌ను విడుదల చేసి సినిమాపై మరింత అంచనాల్ని పెంచా లని మేకర్లు భావిస్తున్నారు. అభిమానుల అంచనాలకు తగ్గట్టే ఉంటాయని నిర్మాత కొమ్మాలపాటి సాయి సుధాకర్ తెలిపారు. దసరాకి విడుదల చేయాలనే లక్ష్యంతో సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోందని అన్నారు. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి హీరోగా నటిస్తుండగా, టేస్టీ తేజ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్‌గా సుభాష్ ఆనంద్, డైలాగ్ రైటర్‌గా బండారు నాయుడు, ఎడిటర్‌గా నాహిద్ మొహమ్మద్, డీఓపీగా హాలేష్ పని చేస్తున్నారు.

# 'గరివిడి లక్ష్మి'గా
## ఆనంది ఫస్ట్ లుక్



ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకునే ఆనంది తన అప్ కమింగ్ మూవీ 'గరివిడి లక్ష్మి'లో అద్భుతమైన పాత్రలో కనిపించనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఒక డీప్ కల్చర్ ని ప్రజెంట్ చేయబోతోంది. అర్థవంతమైన సినిమాలని రూపొందించడంలో పేరుపొందిన ఈ నిర్మాణ సంస్థ ఇటీవలే ఉత్తరాంధ్ర సంప్రదాయాలను అందంగా చూపిస్తూ జానపదం 'నల జిలకర మొగ్గ'తో అందరి మనసులు గెలుచుకుంది. ఇప్పుడు మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆనందిని లెజెండరీ 'గరివిడి లక్ష్మి' పాత్రలో పరిచయం చేశారు. హాఫ్ శారీ ధరించి, రిక్షాలో కూర్చున్న ఆనంది, ఒడిలో సంగీత వాయిద్యం హార్మోనియంతో చిరునవ్వుతో కనిపించడం ఆకట్టుకుంది. గరివిడి లక్ష్మి ఒక గొప్ప బుర్రకథ కళాకారిణి. 1990లలో ఉత్తరాంధ్ర ఫోక్ సాంప్రదాయాల్ని బతికించి, ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు ఆమెకి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. ఆమె పేరే ఇప్పుడు ఆ ప్రాంత చరిత్రలో నిలిచిపోయింది. 'గరివిడి లక్ష్మి' గ్రామీణ జీవనానికి, సంగీత వారసత్వానికి అద్భుతమైన ట్రిబ్యూట్ లా ఉంటుంది. ఇది ఓ ఎమోషనల్ జర్నీ, మన సంస్కృతి మీద ప్రేమతో చేయబడ్డ ఎంటర్‌టైనర్.

# NATSలో హాట్ టాపిక్‌గా 'శంబాల'



యంగ్ హీరో, వెర్సటైల్ యాక్టర్ ఆది సాయి కుమార్ ప్రస్తుతం 'శంబాల : ఎ మిస్టికల్ వరల్డ్' చిత్రంతో అందరినీ ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నారు. ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ టీజర్ అందరిలోనూ ఉత్కంఠను రేకెత్తించిన సంగతి తెలిసిందే. శంబాల టీం వదిలిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, మేకింగ్ వీడియో ఇలా అన్నీ కూడా సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారాయి. ఇక తాజాగా నిర్వహించిన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ కార్యక్రమంలో 'శంబాల' టీజర్ హాట్ టాపిక్‌గా మారింది. విదేశాలలో తెలుగు సంస్కృతి, సినిమా సెలెబ్రేట్ చేసే ప్రతిష్టాత్మక సమావేశాలలో ఒకటైన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ 2025 కార్యక్రమంలో టాలీవుడ్ ప్రముఖులంతా సందడి చేశారు. ఈ క్రమంలో అక్కడ 'శంబాల' టీజర్‌ను ప్రదర్శించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్, సమంత, శ్రీలీల వంటి టాప్ స్టార్లు హాజరైన ఈ కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో 'శంబాల' హాట్ టాపిక్‌గా నిలవడం విశేషం. శంభాల టీజర్‌ను సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ కచేరీలో ప్లే చేశారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన వేదికను అలరించింది. కార్యక్రమానికి హాజరైన అతిరథ మహరథుల నుంచి ఈ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రస్తుతం 'శంభాల: ఎ మిస్టికల్ వరల్డ్' పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భారీ స్థాయిలో ఈ మూవీని ఓ విజువల్ వండర్‌గా, టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉండేలా నిర్మిస్తున్నారు. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ మూవీని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు.

# ఆనంద్ దేవరకొండ చేతుల మీదుగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

కొంపల్లిలో సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయన్ వైష్ణవి చైతన్య చేతుల మీదుగా జరిగింది. పెంపుడు జంతువులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన వైద్య చికిత్సను సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ అందిస్తోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డైరెక్టర్ మధుర శ్రీధర్ రెడ్డి, సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ డా.శ్రీ రెడ్డి, సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ఎండీ సంధ్య బి.రెడ్డి, వారి కూతురు అక్షత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.



శ్రీ రెడ్డి మాట్లాడుతూ - సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి అతిథులుగా వచ్చిన ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యకు థ్యాంక్స్. మేము విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ చేతుల మీదుగా జుబ్లీహిల్స్ బ్రాంచ్ ప్రారంభించాం. అప్పటినుంచి వారితో మంచి రిలేషన్ ఏర్పడింది.

# అందాల అనుపమ



నటులన్న తర్వాత ఎవరికైనా అన్ని రకాల పాత్రలు చేయా లని ఉంటుంది. నిజమైన నటులెవరైనా ఎప్పుడూ కొత్తగా చేయాలనే పరితపిస్తుంటారు. అయితే అది కేవలం హీరోలకు మాత్రమే కాదు, హీరోయిన్లకు కూడా ఈ తరహా ఆశలుం టాయి. సినిమా కథ మొత్తం తమ పాత్ర చుట్టూనే తిరగాలని, తమపైనే సినిమా కథ ఆధారపడాలని అనుకుంటూ ఉంటారు. అందులో భాగంగానే లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేయాలని, వాటితో నటిగా తమని ఇంకా బెటర్ గా నిరూపిం చుకుని తమ మార్కెట్ ను పెంచుకోవాలని అనుకుంటారు కానీ అందరికీ లేడీ ఓరియెంటెడ్ సినిమాలు వర్కవుట్ అవ్వవు. అప్పట్లో సావిత్రి, విజయశాంతి, ఆ తర్వాత అనుష్క, నయనతార లాంటి వాళ్లకు కుదిరింది తప్పించి అందరికీ ఈ జానర్ వర్కవుట్ అవదు. వర్కవుట్ అయినా అవకపోయినా కొందరు కథ నచ్చడం వల్లనో లేదా తమకున్న కోరిక వల్లనో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసి తమను తాము పరీక్షించు కుంటూ ఉంటారు. కానీ సరైన మార్కెట్ లేకపోవడంతో ఆ సినిమాలకు రావాల్సిన ఆదరణ రాదు. ఈ విషయం అంద రికీ తెలిసినప్పటికీ హీరోయిన్లు ఎవరూ దాన్ని చెప్పడానికి ఇష్టపడరు. కానీ అనుపమ పరమేశ్వరన్ మాత్రం ఈ విష యంలో ఓపెన్‌గా మాట్లాడి వార్తల్లో నిలిచారు. అనుపమ లీడ్ రోల్‌లో పరదా అనే సినిమా చేస్తున్నారు. ఎప్పుడో మూడేళ్ల ముందు మొదలైన ఈ సినిమా పూర్తై కూడా సంవత్సరమ వుతుంది. కానీ వివిధ కారణాలతో పరదా వాయిదా పడుతూ ఆఖరికి ఆగస్ట్ 22న రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకుంది. రీసెంట్ గా ఈ సినిమా నుంచి థీమ్ సాంగ్ ను రిలీజ్ చేస్తూ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అనుపమ లేడీ ఓరియెంటెడ్ సినిమాలపై మాట్లాడారు. ఒక సినిమా పోస్టర్ మీద కేవలం హీరోయిన్ మాత్రమే ఉంటే ఎవరికీ దానిపై ఇంట్రెస్ట్ రాదని, ఆ సినిమాలను చూడ్డానికి ఎవరూ ముందుకు రారని, ఈ సినిమా కోసం థియేటర్ వరకు వెళ్లాలా అనుకుంటారని అని మొహమాటం లేకుండా ఉన్న నిజాన్ని ఓపెన్ గా చెప్పేశారు అనుపమ. అనుపమ మాటలు విన్న తర్వాత ఇలాంటి నిజాలు ఒప్పుకోవాలన్నా, ఓపెన్ గా మాట్లాడాలన్నా గట్స్ కావాలని, అనుపమను మెచ్చుకుంటున్నారు. కమర్షియల్ సినిమాలు, హీరో ఓరియెంటెడ్ సినిమాలకు ఉన్న ఇంట్రెస్ట్ ఆడియన్స్ కు ఉమెన్ సెంట్రిక్ సినిమాలకు ఉండదనేది ఓపెన్ సీక్రెట్ అయినప్పటికీ ఎవరూ ఈ విషయం గురించి మాట్లాడరు. కానీ అనుపమ దీన్ని మీడియా ముందుకొచ్చి స్టేజ్ పై చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044